1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
బుధవారం | జనవరి 08, 2025 | www.navatelangana.com

గంధ మల్ల మమత మృతికి సంతాపం



నవ తెలంగాణ -నకిరేకల్

పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ నియోజకవర్గ అధ్యక్షుడు గంధ మల్ల జానయ్య గౌడ్ సతీమణి గంధ మల్ల మమత అనారోగ్యంతో మృతి చెందింది. మంగళవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. దహన సంస్కరాల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

రిజర్వాయర్ పనులను అడ్డుకున్న భూనిర్వాసితులు



నవతెలంగాణ-మర్రిగూడ

శివన్నగూడ రిజర్వాయర్‌లో భూములు కోల్పోయిన భూ నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం భూ నిర్వాసితులు రిజర్వాయర్ పనులను అడ్డుకొని ఆందోళన చేపట్టారు. ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తుందని, మల్లన్న సాగర్ భూ నిర్వాసితులకు ఏ విధమైన నష్టపరిహారం చెల్లించారో అదే మాదిరిగా తమకు నష్టపరిహారం చెల్లించి, ఇంటి స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రభుత్వం స్పందించే వరకు నిరాహార దీక్ష చేపడతామని హెచ్చరించారు.

సంక్రాంతికి పండుగకు..
ధరల మంటలు







- కాగుతున్న నూనెలు..
- అరిసెలకు రేషన్ బియ్యం కరువు
- రియల్ వ్యాపారంతో భోగి పండ్లు బహుదూరం
- పెరిగిన ధరలతో... రైతులకు మసకబారుతున్నా కాంతులు





సంక్రాంతి పండుగకు... ధరల మంటలు

	2024 లో ధరలు..	2025 లో ధరలు
పామాయిల్	రూ .90 కేజీ	150
పల్లి నూనె	రూ. 110	180
బెల్లం	రూ. 55	60
కొబ్బరి	రూ. 150	200
మినప గుండ్లు	రూ. 90	130
నువ్వులు	రూ.160	200
గోధుమపిండి	రూ.40	60

నవతెలంగాణ నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

చిన్నారులకు భోగి పళ్ళు పోసి పెద్దవాళ్ల మురిసిపోతారు.. సూర్యుడు సంక్రాంతి రోజున మకర రాశిలోకి ప్రవేశించింది మొదలు ఉత్తరాయణ పుణ్యకాలం మొదలవుతుంది. నెల రోజులపాటు కొనసాగిన ధనుర్మాస ముగింపును గుర్తు చేస్తూ మకర సంక్రాంతి పండుగ వస్తుంది. రైతులు చెమటోడ్చి పండించిన పంటలు చేతికొచ్చే సమయం సంక్రాంతి కాబట్టి ఇది రైతులందరికీ విశేషమైన పండుగ. పండుగ సందర్భంగా హరిదాసుల కీర్తనలు, బసవన్నల ఆటలు, జంగమ దేవరల విన్యాసాలు తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సందడికి ప్రతీకగా కనిపిస్తాయి.

సంక్రాంతి పండుగకు ఇంటికి వచ్చే వారిని ఆదరించి సాధ్యమైనంత దానధర్మాలు చేసిన వారికి సంక్రాంతి పండుగ విశేషమైన ఫలితాలను ఇస్తుందని చెబుతారు. సంక్రాంతి పండుగ సందర్భంగా పంట చేతికి వచ్చిన రైతులు సంతోషంగా కొత్త ధాన్యంతో పొంగలి చేసి, సూర్యభగవానుడికి నివేదించి, వివిధ రకాల పిండివంటలు తయారు చేసి, బంధుమిత్రులతో సంతోషంగా గడుపుతారు. ఇది ఆనవాయితీ. మొదటి రోజు భోగి, రెండవ రోజు మకర సంక్రాంతి, మూడవ రోజు కనుమ. కొన్ని ప్రాంతాలలో నాలగవ రోజు ముక్కనుమగా జరుపుకుంటారు. ఈ మూడు రోజులలో మొదటి రోజు బోగిమంటలతో, రెండవ రోజు పొంగలి, పిండివంటలతో, పితృ దేవతల, దేవుళ్ళ పూజలతో, మూడవ రోజు గో పూజలతో అలాగే మాంసప్రియులకు మంచి కూరలతో, మూడురోజుల పండుగ ఎంతో ఆనందంగా కొనసాగుతుంది.

తగ్గుతున్న పిండి వంటల ఘుమ ఘుమలు..

సంక్రాంతి వచ్చిందంటే చాలు.. పిండి వంటలు గుర్తుకు వస్తాయి. సంక్రాంతికి ప్రతీ ఇంట్లో పిండి వంటలు ఉండాల్సిందే. పండగ కోసంవారం రోజుల నుంచే పిండి వంటలు తయారు చేస్తుంటారు. అరిసెలు, అప్పాలు, బొబ్బట్లు, జంతికలు, సకినాలు, నువ్వుల ఉండలు ఇలా ప్రాంతాలను బట్టి రకరకాల పిండి వంటలు తయారుచేస్తూ ఉంటారు. ఈ ఒక్కొక్క పిండి వంటకు ఒక్కొక్క రుచి ఒక్కొక్కప్రత్యేకత ఉంటుంది. కానీ ప్రస్తుతం పెరుగుతున్న ధరలతో ఇంట్లో వంటకాలు చేసుకోవడం కంటే బయట మార్కెట్లో స్వగృహ ఫుడ్స్ లో కొనుక్కోవడం మేలు అని భోజన ప్రియులు ముగ్గు చూపుతున్నారు.

> సంక్రాంతి పండుగ సమీపిస్తున్న తరుణంలో నిత్యావసర వస్తువుల ధరలు అమాంతం పెరిగిపోతున్నాయి. పెరిగిన ధరలతో ప్రజలు ఇప్పటికే సతమతమవుతున్నారు. ధరల పెరుగుదల పండుగమీద ప్రభావం చూపనుంది.

సంక్రాంతి వంటకాలు ఇలా..

1 అరిసెలు. 2 కొబ్బరి బూరెలు. 3 నువ్వుల ఉండలు 4 కజ్జికాయలు .5 గారెలు .6 జంతికలు. 7 సున్నుండలు చేసుకోవడం ప్రత్యేకం.

కాగుతున్న నూనెలు.. అరిసెలకు రేషన్ బియ్యం కరువు

సంక్రాంతి పండగ అనగానే ముందుగా గుర్తుకొచ్చేవి అరిసెలు. అరిసెలు లేని సంక్రాంతిని ఊహించుకోవడం కష్టం అంటే దాని ప్రాధాన్యత తెలుసుకోవచ్చు. బెల్లంతో చేసిన అరిసెలు ఆరోగ్యానికి శ్రేష్ఠం. వీటి తయారీలో కొత్త బియ్యపు పిండి, నూనె, బెల్లం, నువ్వులు వాడు తారు. రోజురోజుకు నూనెల ధరలు పెరిగిపోవడంతో రకరకాల పేర్లతో కొత్త కొత్త బ్రాండ్లతో 150 నుంచి మొదలుకొని 210 వరకు నూనెల ధరలు పలుకుతున్నాయి. రేషన్ షాపుల్లో సరఫరా అవుతున్న బియ్యంతో అరిసెలు తయారీలో ఎక్కువగా ఇష్టపడతారు. ప్రభుత్వం నిర్లక్ష్యం. రేషన్ షాపులకు గ్రహణంగా మారింది. హమాలీల సమ్మెతో ఇప్పటివరకు సగం షాపులకు రేషన్ బియ్యం సరఫరా కాలేదు.

రియల్ వ్యాపారంతో భోగి పండ్లు బహుదూరం

పట్టణాలు గ్రామాలు అని తేడా లేకుండా వ్యవసాయ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారం పేరుతో వ్యాపారం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ భూముల్లో ఎక్కడపడితే అక్కడ. రేగి పండ్ల చెట్లు ఉండడం సర్వసాధనం. సంక్రాంతి పండుగ అంటే భోగి పండ్లతో. ఇంటి ముందు ముగ్గులు వేయడం అందులో కూడా రేగి పండ్లతో గొబ్బమ్మలు పెట్టడం సంప్రదాయం. చిన్నారులకు భోగి పళ్ళు పోసి పెద్దవాళ్లు మురిసిపోతారు. ఇలా ప్రాధాన్యత ఉన్న భోగి పండ్ల చెట్లు కొండలు, గుట్టలో మాత్రమే కనిపిస్తున్నాయి. పట్టణాల్లో, గ్రామీణ ప్రాంతాల్లో సైతం కొనుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. రియల్ వ్యాపారంతో భోగి పండ్లు బహుదూరంగా మారిపోయాయి.

పెరిగిన ధరలతో... రైతులకు మసకబారుతున్నా కాంతులు

రైతులు చెమటోడ్చి పండించిన పంటలు చేతికొచ్చే సమయం సంక్రాంతి కాబట్టి ఇది రైతులందరికీ విశేషమైన పండుగ సాగు కోసం పెట్టుబడికి అప్పులు తెచ్చి. పెరుగుతున్న ధరలతో అతలాకుతలం అవుతున్న రైతులకు సంక్రాంతి కాంతులు అంతంత మాత్రాన మిగులుతున్నాయి. పంట ఇంటికి వచ్చింది సంబరాలు చేసుకుందాం అనే పరిస్థితి నేడు లేదు. అన్ని పండుగలాగా మాదిరిగా సంక్రాంతి సైతం సాధారణ పండుగగా మారిపోతుంది. విత్తనాలు ఎరువులు, పెరిగిన వ్యవసాయ ఖర్చులతో సంక్రాంతి కాస్త రైతులకు మసకబారుతుంది అని రైతులు వాపోతున్నారు.



ఎర్ర జెండా పోరాటాల తోనే ...
సమస్యలు పరిష్కారం

- హామీలను అమలు చేసి చిత్తశుద్ధి నిరూపించుకోవాలి
- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సమావేశంలో జూలకంటి

నవతెలంగాన- చిట్యాల

ఎర్ర జెండా పోరాటాల తోనే సమస్యలు పరిష్కారమవుతాయని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఆయన మంగళవారం చిట్యాలలో జరిగిన ఆ పార్టీ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడేది ఎర్రజెండా మాత్రమే అన్నారు. దేశానికి ఎర్ర జెండా అవసరం అని.., ఎర్రజెండా బలహీన పడితే దేశ ప్రజలకే ప్రమాదం అన్నారు. కేంద్రంలోని ప్రధాని మోడీ పాత విధానాలే అవలంభిస్తున్నారని, ప్రజా సమస్యలు పరిష్కారం చేయడం చేతకాక, ప్రజల దృష్టిని మళ్లించేందుకే జమిలి ఎన్నికలు తెరపైకి తెచ్చారని విమర్శించారు. ప్రజలు జమిలి ఎన్నికలు కావాలని కోరుకోలేదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా జమిలి ఎన్నికలు అంటూ హడావుడి చేస్తున్నారని విమర్శించారు.. మతం, సెంటిమెంట్ పేరుతో దేశంలో ,ప్రజల్లో ఐక్యత లేకుండా చేస్తున్నారన్నారు. రాజకీయాన్ని ఒక పెద్ద వ్యాపారంగా మార్చారని, బడాబాబులు ,కార్పొరేట్ శక్తులు రాజకీయాల్లో చొరబడి ప్రజాస్వామ్యన్ని ఖునీ చేస్తున్నారన్నారు. ఎన్నికల్లో పోటీ చేసి, కోట్ల రూపాయలు ఖర్చు చేసి, అధికారంలోకి వచ్చాక సంపాదించుకుంటున్నారన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ 6 గ్యారంటీలు చెప్పిందని, అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా హామీలు అమలు కాలేదన్నారు. అమలు చేసిన కొన్ని హామీలు కూడా పూర్తిగా అమలు చేయడంలేదన్నారు. హామీల అమలుకు నిధుల కొరత సాకు చూపడం సరికాదన్నారు. ఎన్నికల ముందు రాష్టం అప్పులో ఉన్నదని కాంగ్రెస్ కు ముందే తెలుసునని, అయినా హామీలు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. ప్రజా సంక్షేమం అమలు కాకపోవడంతో అన్ని వర్గాల ప్రజల్లో వ్యతిరేకత, అసంతృప్తి వస్తున్నదన్నారు. వెంటనే ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. ప్రజా సమస్యలను పట్టించుకోకుండా బీఆర్ఎస్, బీజేపీ తమ రాజకీయ ప్రయోజనాల కోసం పాకులాడుతున్నాయన్నారు. జిల్లా లో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలన్నారు. డిండి ఎత్తిపోతల పథకానికి డీపీఆర్ఓ అనుమతి ఇవ్వడం హర్షణీయ మన్నారు. సీపీఐ(ఎం) ఉద్యమాల ఫలితమే నిధులు మంజూరు అయ్యాయని చెప్పారు.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ కార్యకర్తలు నాయకులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డబ్బికార్ మల్లేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, నారి ఐలయ్య, కందాల ప్రమీల, సయ్యద్ హషం, లక్ష్మీనారాయణ, పాలడుగు నాగార్జున, పాలడుగు ప్రభావతి, వీరేపల్లి వెంకటేశ్వర్లు, బండ శ్రీశైలం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య,జిట్ట సరోజ తదితరులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మ దేవాలయంలో స్పీకర్ ప్రత్యేక పూజలు



నవతెలంగాణ- నాగార్జునసాగర్

నాగార్జునసాగర్ హిల్ కాలనీ బుద్ధవనం ముత్యాలమ్మ దేవాలయంలో తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ రావు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ వార్షికోత్సవం సందర్భంగా దేవాలయ ధర్మకర్త కుటుంబ సభ్యులైన స్పీకర్ గడ్డం ప్రసాద్ రావు దేవాలయానికి వచ్చారు. ఈ సందర్భంగా దేవాలయ అభివృద్ధి కమిటీ ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట శాసనసభ్యులు వినోద్ ,వంశీకృష్ణ, స్థానిక దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ గజ్జల వెంకటరెడ్డి , కమిటీ సభ్యులు రాంబాబు, రాజా గోపాల్ రెడ్డి, ఉంగరాల శీను, సాగర్ బాబు తదితరులు ఉన్నారు.

స్వాగతం పలికిన ఎస్పీ, సబ్ కలెక్టర్

నాగార్జునసాగర్ కు చేరుకున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ రావుకు ఎస్పీ శరత్చంద్ర పవర్ మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ఘనంగా స్వాగతం పలికారు . ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు, ,తదితరులు ఉన్నారు.

ఇండస్ట్రియల్ ద్వారా అమలయ్యే సబ్సిడీలు కొనసాగించాలి

- కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున



నవతెలంగాణ -క్లాక్‌టవర్

నిరుపేదలకు నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సబ్సిడీ ద్వారా వాహనాలు,,పరిశ్రమలు,,స్వయం ఉపాధి పథకాలకు ఇచ్చే సబ్సిడీ యథావిధిగా అమలు చేయాలని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. మంగళవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన రాష్ట్ర ఉపాధ్యక్షులు జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను, రాష్ట్ర కమిటీ సభ్యులు రేమిడాలా పరుశరాములుతో కలిసి మాట్లాడారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 1నుండి టాక్సీ, మోటారు క్యాబ్ సబ్సిడీలు ఏస్సీ ఏస్టి లబ్దిదారులకు నిలిపి వేస్తున్నట్లు ప్రకటించడం అన్యాయమన్నారు. ఇప్పటికే మూడేండ్లుగా సబ్సిడీలు రావడం లేదని తెలిపారు. బ్యాంకులకు రుణాలు కట్టలేకపోవడం వల్ల జప్తు చేస్తున్న ఘటనలు జరిగాయాని తెలిపారు. ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వలన పేద కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఉండన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఇందిరమ్మ రాజ్యం తెస్తున్నామని పేదరికం లేకుండా చేస్తామని వాగ్దానం చేసి నేడు పేదల పొట్టలు కొడుతున్నారని, నిరుద్యోగుల పాలిట శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. దళిత, గిరిజన, వికలాంగులతో కలిపి జిల్లా పరిశ్రమల ఆఫీస్ ఎదుట నిరసన దీక్షలు చేయనున్నట్లు తెలిపారు.

జెన్కో ఏఈ ఉద్యోగం సాధించిన యువతీ, యువకుడు





నవ తెలంగాణ -కొండమల్లేపల్లి

మండల పరిధిలోని కోల్ ముంతలపాడు గ్రామానికి చెందినటువంటి బొడ్డుపల్లి యాదయ్య, యాదమ్మ దంపతుల కుమారుడు బొడ్డుపల్లి చంద్రశేఖర్ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసినటువంటి జెన్కో ఏఈ ఫలితాలలో ప్రతిభ కనబరిచి ఏఈగా నియమితులై యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలో ఏఈగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌ను కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు. కోల్‌ముంతల్ పహాడ్ గ్రామపంచాయతీ పరిధిలోని మంత్రియా తండాకు చెందినటువంటి రమావత్ వస్త్రం శారద దంపతుల కుమార్తె ఆర్. మనిషా ఇటీవల వెలువడినటువంటి జెన్కో ఫలితాలలో ప్రతిభ కనబరిచి జెన్కో ఏఈగ నియమితులై శ్రీశైలం విద్యుత్ కేంద్రంలో ఏఈగా బాధ్యతలు స్వీకరించారు. యువతి, యువకుడు ఇద్దరు జెన్కో ఏ ఈ ఉద్యోగాలు సాధించడంతో మండల ప్రజలు ,గ్రామస్తులుఅభినందనలు తెలిపారు.

అర్హులైన పేదలందరికీ లబ్ధి చేకూరుస్తాం


ఎమ్మెల్యే వేముల వీరేశం



నవ తెలంగాణ -నకిరేకల్

అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లను కేటాయిస్తామని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులను పారదర్శకంగా ఎంపిక చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్, మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కిరణ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ బాలయ్య, మున్సిపల్ చైర్మన్ చౌగొని రజిత శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ బచుపల్లి శ్రీదేవి గంగాధర్ రావు, నాయకులు గాదగోని కొండయ్య, గాజుల సుకన్య శ్రీనివాస్, పన్నాల శ్రీనివాసరెడ్డి, ఉగ్గిడి శ్రీనివాస్ తదితరులున్నారు.


ఇంట్లో చోరీ



నవ తెలంగాణ- మిర్యాలగూడ రూరల్

ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంటి తాళం పగలగొట్టి ఇంట్లోనీ ఆభరణాలు గుర్తు తెలియని దుండగులు అపహరించిన సంఘటన పట్టణంలోని కృష్ణ మానస కాలనీలో చోటుచేసుకుంది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కృష్ణమానస కాలనీకి చెందిన పందిరి వేణు తన కుటుంబ సభ్యులతో కలిసి ఈనెల 5న తిరుపతికి వెళ్లారు. తిరిగి ఈనెల 7న తెల్లవారుజామున వారు తిరిగి వచ్చి ఇంటిని గమనించగా ఇంటికి వేసిన తాళాలు పగలగొట్టి ఉండడంతో లోపలికి వెళ్లి చూడగా గుర్తు తెలియని దుండగులు పడకగది తలుపు కూడా పగలగొట్టి అల్మారాలోని దాదాపు 15 తులాల బంగారం, వెండి, కొంత నగదు దొంగలించికెళ్లారని అన్నారు. ఈ మేరకు బాధితుడు వేణు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని క్లూజ్ టీం ని రప్పించి ఆధారాలు సేకరించి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

జిల్లాలో చైనా మాంజా వాడకం నిషేదం : ఎస్పీ



నవ తెలంగాణ -నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

సంక్రాంతి సందర్భంగా పతంగులకు నైలాన్,సింథటిక్ తో తయారు చేసినా చైనా మంజా నేషదమని ఎస్పీ శరత్‌చంద్ర పవార్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో చైనా మాంజా విక్రయాలు, వినియోగాల పైన ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందనీ,ఎవ్వరయిన నిలువ ఉంచిన, తయారుచేసిన, అమ్మిన, అమ్మడానికి ఎవ్వరయిన ప్రోత్సహించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోబడుననని తెలిపారు. చైనా మాంజను పతంగులకు వాడి బయట పడేసినట్లయితే అవి చెట్లకు, ఎలక్రిక్ తీగలకు తగిలి వేలాడి ప్రజలకు మరియు జంతువులకు ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని ఈ మాంజా తగిలి కొన్ని ప్రాంతాలలో ప్రమాద సంఘటనలు చోటుచేసుకున్నాయని తెలిపారు. కావున విక్రయదారులు ఎవ్వరయిన చైనా మంజా నిలువచేసిన, అమ్మిన, వాడిన డయల్ 100 కి గాని సమీప పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించగలరని వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడునని తెలిపారు.

రోడ్డు భద్రత సూచనలు పాటించాలి

- ఏఎస్పీ మౌనిక

నవతెలంగాణ- దేవరకొండ

వాహనాలు నడిపే డ్రైవర్లు రోడ్డు భద్రత సూచనలు పాటించాలని ఏఎస్పీ పి. మౌనిక అన్నారు. దేవరకొండ ఆర్టీసీ డిపోలో మంగళవారం జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. డ్రైవర్లకు మానసిక ఒత్తిడి ఉంటుందని, అయినప్పటికీ దృఢంగా ఉంటూ.. డ్రైవింగ్ లో జాగ్రత్తలు పాటించి ప్రయాణికులను గమ్య స్థానాలకు సురక్షితంగా చేర్చాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగితే మీ కుటుంబంతో పాటు, ఎదురుగా వచ్చే వారి కుటుంబాలు కూడా ఇబ్బంది పడాల్సి వస్తుందని అన్నారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని అన్నారు. డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు మాట్లాడుతూ దేవరకొండ డిపో పరిధిలో గతంతో పోలిస్తే చాలావరకు ప్రమాదాలు తగ్గాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ నరసింహులు, అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు, ఎంఎఫ్ కృష్ణయ్య, వెల్ఫేర్ బోర్డు మెంబర్స్ పాపారాజు, సమద్, మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీసీ గురుకులాన్ని సందర్శించిన విద్యా కమిషన్ చైర్మెన్

నవతెలంగాణ -నాగార్జునసాగర్

నాగార్జునసాగర్ లోని మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకుల విద్యాలయాన్ని మంగళవారం తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి సందర్శించి పరిశీలించారు .ఈ సందర్భంగా ఆయన పాఠశాల, జూనియర్ డిగ్రీ కళాశాల కు సంబంధించిన వివరాలను ప్రిన్సిపల్ రాజశేఖర్ ని అడిగి తెలుసుకున్నారు. విద్యాలయంలో విద్యార్థులకు అందుతున్న వసతులు, విద్యాబోధనపై ఉపాధ్యాయులతో సమీక్ష నిర్వహించారు.

ఎంజీయూలో.. ఆడ పిల్లలకు గొడ్డు కారంతో అన్నం కలకలం

- ఇది కల్పితం ఇందులో వాస్తవం లేదు : విద్యార్థినులు
- ఎంజీయూ రిజిస్టర్ అల్వాల్ రవి



నవతెలంగాణ- నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

నల్గొండ మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో ఉదయం గొడ్డు కారంతో టిఫిన్ పెడుతున్న యాజమాన్యం అని సోషల్ మీడియాలో ఫొటోలు, వీడియోలు వైరల్ అయిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. నల్గొండ జిల్లా కేంద్ర పరిధిలోని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలోని కృష్ణవేణి హాస్టల్‌లో ఉదయం టిఫిన్ సందర్భంగా విద్యార్థులకు గొడ్డు కారంతో అన్నం పెడుతున్న మహాత్మా గాంధీ యూనివర్సిటీ యాజమాన్యం అని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. అన్నంలో గొడ్డు కారం పెడుతున్నాం అనే వచ్చిన వీడియోలు ఫొటోలలో వాస్తవం లేదని ఇది కేవలం కల్పితం మాత్రమే అని యూనివర్సిటీ హాస్టల్ వార్డెన్ దోమల రమేష్ పేర్కొన్నారు. కావాలని గిట్టని వారు వీడియో, ఫొటోలు తీసి సోషల్ మీడియాలో అప్లోడ్ చేశారని చెప్పారు. వాస్తవానికి యూనివర్సిటీ లో చదివే ఒక అమ్మాయి వారి కుటుంబ సభ్యులు మాలాధారణ చేశారని, దీంతో ఎల్లిపాయ, ఉల్లిగడ్డ, నేను తినకూడదు కాబట్టి అన్నంలో నూనె కారం కలుపుకొని తింటాను. దయచేసి ఏర్పాటు చేయండి అని కోరడంతో హాస్టల్ మెస్ లో పనిచేసే సిబ్బంది ఆ విద్యార్థిని ఆవేదనను నమ్మి కారం తీసుకొచ్చారే తప్ప. భోజనంలో గొడ్డుకారం పెడుతున్నామనేది అవాస్తవం. ఫొటోలు వీడియోలో కనిపించేది వాస్తవం లేదని విద్యార్థినులు లిఖితపూర్వకంగా యాజమాన్యానికి విన్నవించుకున్నారు. సహజంగా హాస్టల్ లో ఉదయం సమయంలో ఇడ్లీ టిఫిన్ పెట్టేటప్పుడు చాలామంది అమ్మాయిలు ఇడ్లీతో పాటు కారం కావాలని అడగడం సహజ సిద్ధమని, అయినప్పటికీ ఎప్పుడు కూడా కారం భోజనంలో ఇవ్వలేదని ఆ విద్యార్థిని కోరిక మేరకు మాత్రమే బయటికి తేవాల్సి వచ్చిందని ఆ మెస్ లో పనిచేసే. సిబ్బంది పేర్కొన్నారు. ఇలాంటి సంఘటన యూనివర్సిటీ పరిధిలో ఎప్పుడు కూడా జరగలేదని యాజమాన్య దృష్టికి కూడా విద్యార్థినులు తేలేదు. ఈ ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని యూనివర్సిటీ రిజిస్టర్ అల్వాల్ రవి నవతెలంగాణకు వివరణ ఇచ్చారు.

ఎంయూజీ వసతి గృహాన్ని పరిశీలించిన అధికారులు

నార్కట్‌పల్లి : మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం కృష్ణవేణి వసతి గృహంలో కారం, అన్నం ఫోటోలు, వీడియోలు తీసి మీడియాకు ఉన్నత అధికారులకు ఫిర్యాదులు అందిన నేపథ్యంలో విశ్వవిద్యాలయ అధికారులు సంఘటనను ప్రత్యక్షంగా పరిశీలించారు. హాస్టల్స్ డైరెక్టర్ డా దోమల రమేష్, డిప్యూటీ డైరెక్టర్ డా సాంబారు కళ్యాణి నేతత్వంలో, వార్డెన్లు రాజేశ్వరి, డా జ్యోతి ప్రత్యక్షంగా వసతి గహానికి వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థినులుహాస్టల్ వర్కర్స్ తో చర్చించిన అనంతరం జరిగిన వివాదంపై వివరణ ఇస్తూ బాలికల హాస్టల్ పూర్తిగా విద్యార్థినుల భాగస్వామ్యంతో వారి నచ్చిన మెనూ ప్రకారమే నిర్వహణ జరుగుతుందన్నారు. బీటెక్ విద్యార్థులకు పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో వారికోసం సిద్ధపరచిన అన్నాన్ని కొందరు విద్యార్థినులు వారి ఇష్ట ప్రకారమే కారంతో తీసుకున్నట్లు తెలిపారు. జరిగిన సంఘటనపై విద్యార్థినులు, హాస్టల్స్ వర్కర్స్ లిఖితపూర్వకంగా వివరణ ఇచ్చినట్లు తెలిపారు. సంఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
బుధవారం | జనవరి 08, 2025 | www.navatelangana.com

రుణమాఫీ, రైతు భరోసా అమలు చేయాలి

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా



నవతెలంగాణ-ఆత్మకూరు(ఎస్)

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం రైతు రుణమాఫీ, రైతుభరోసా అమలుచేయాలని, హామీల అమలులో నిర్లక్ష్యం చేస్తున్న రేవంత్ ప్రభుత్వానికి నిరసనగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తూడి నరసింహారావు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులను అన్ని విధాలుగా ఆదుకున్నామన్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మర్ల చంద్రారెడ్డి, ముద్దం కృష్ణారెడ్డి, బత్తుల ప్రసాద్, సానబోయిన సుధాకర్, కన్నయ్య, సుందర్, అంజయ్య, రవీందర్ రెడ్డి, రామ్ రెడ్డి, వెంకన్న,తన్నీరు యాదగిరి, కృష్ణారెడ్డి, నాగరాజు, సైదులు, రాములు పాల్గొన్నారు.

గుడిబండ ఉర్సులో తీవ్ర విషాదం

కొలనులో పడి బాలుడు మృతి

నవతెలంగాణ-కోదాడరూరల్



మండల పరిధిలోని గుడిబండ ఉర్సు కొలనులో బాలుడు పడి మృతి చెందిన ఘటన సోమవారం చోటుచేసుకొని ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో ఉరుసు ఉత్సవాలు జరుగుతున్నందున హైదరాబాద్ చార్మినార్‌కు అఫిన్ బేగం తన కుమారుడు మహమ్మద్ సౌద్(5)తో కలిసి దర్శనానికి ఆదివారం వచ్చి దర్గాపైనే ఉన్నారు. సోమవారం మధ్యాహ్నం రెండు గంటలకు ఆడుకుంటూ దర్గా వద్ద ఉన్న కొలను వద్దకు వెళ్లి అందులో ప్రమాదవశాత్తు పడి చనిపోయినాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ఏరియా హాస్పిటల్‌కు బాలుని మృతదేహాన్ని తరలించారు. తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి తెలిపారు.

ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య

- **ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి**

నవతెలంగాణ-మునగాల



ప్రభుత్వ విద్యారంగంలో మాత్రమే పిల్లలకు నాణ్యమైన చదువులు వస్తాయని, విద్యార్థులు సమాజాన్ని అర్థం చేసుకుంటారని ఉపాధ్యాయ ఎమెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. మంగళవారం మోడల్ స్కూల్ జిల్లా పరిషత్ హైస్కూల్లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ లక్ష్యాలైన ఆర్థిక సామాజిక అంతరాలు తొలగించే క్రమం విద్య నుంచే ప్రారంభమవుతుందని చెప్పారు. ఈ విషయాన్ని మహానీయులు అంబేద్కర్ మరికొంత మంది పెద్దలందరూ చెప్పారని గుర్తుచేశారు. అది సాకారం కావాలంటే ప్రభుత్వ విద్యారంగం తప్ప మరో మార్గం లేదన్నారు. ఇంకా పెండింగ్‌లో వున్న ఉపాధ్యాయుల బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని చెప్పారు. ఇప్పటికే నాలుగు డిఏలతో పాటు రకరకాల బిల్లులు పెండింగ్‌లో వున్నాయని గుర్తుచేశారు. గత మార్చి నుంచి ఉపాధ్యాయులు, ఉద్యోగులు రిటైర్మెంట్ అవుతున్నారని చెప్పారు. పెరుగుతున్న ధరలకను గుణంగా మధ్యాహ్నన బోజన రే ట్లను పెంచాలన్నారు.కోడి గుడ్డు ధరలు పెరిగి పోయినందున ని ర్వాహకుల పై ఆర్థిక భారం పడు తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మధ్యాహ్నన బోజన నిర్వాహకు లందరూ బలహీన వర్గాలకు చెం దిన వారేనని వారికి ఇచ్చే 3వేల పారితోషికాన్ని మరింత పెంచాల న్నారు.దీని పై కేంద్రం చొరవ చూ పాలని సూచించారు. వచ్చే కేంద్ర బడ్జెట్ లో ప్రీ ప్రయిమరీ తరగతు లను తెలంగాణ లో ఏర్పాటు చే సేందుకు కేంద్రం 5వేల గ్రాంట్ ను ఇవ్వాలని డిమాండ్ చేశారు.గత 6సంత్సరాలు గా ఎమెల్సీగా వుం డి తను చేసిన పనిని ఉపాధ్యా యులు పరిశీలించాలని సూచిం చారు.ఏ మాటైతే చెప్పానో ఆమా ట ప్రకారం ఉపాధ్యాయుల గొంతు క సమస్యల పరిష్కారం కోసం కృషి చేశానని గుర్తు చేశారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వవిద్యాసంస్థల బలోపేతం కోసం అటు శాసన మండలిలోను మరియు బయట శక్తి వంచన లే కుండా కృషి చేశానని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశా లల మరియు గురుకుల మోడల్ స్కూల్ ఉపాధ్యాయ బదిలీల వి షయంలో న్యాయ పోరాటాన్ని నిర్వహించి ప్రభుత్వాన్ని ఒప్పించి బదిలీల సమస్యను పరిష్కరించ డం జరిగిందన్నారు.రాబోయే ఉ పాధ్యాయ శాసన మండలి ఎన్ని కల్లో టీఎస్ యుటి ఎఫ్ మరియు అధ్యాపక ఉద్యోగ ప్రజాసంఘాల మద్దతుతో తనను మరోసారి ఉ పాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల బరి లో నిలుస్తున్నానని చెప్పారు. ఉపాధ్యాయ అధ్యాపక లోకం మరో కసారి తనకు ఉపాధ్యాయ ఎమ్మె ల్సీగా తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గె లిపించాలని విజ్ఞప్తి చేశారు, ఈ సమావేశంలో టీపీఎస్వి రాష్ట్ర వై స్ ప్రెసిడెంట్ కెవి మంగ,మాజీ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ధన మూర్తి, స్థానిక ఎంఈఓ పిడతల వెంకటేశ్వర్లు,ఆదర్శ పాఠశాల ప్రి న్సిపల్ బూర సైదయ్య గౌడ్, ఆద ర్శ పాఠశాల మరియు జిల్లా పరిష త్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయి ని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి



- **జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్**

నవతెలంగాణ-తిరుమలగిరి

చదువులో వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, విద్యార్థులు మంచిగా చదివి సమాజంలో గుర్తింపు తెచ్చుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం తిరుమలగిరి మున్సిపాలిటి పరిధిలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. రాబోయే పదవ తరగతి పరీక్షలో నూరుశాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఇప్పటినుండే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఉపాధ్యాయులకి సూచించారు. పదవ తరగతి విద్యార్థులకి ఉదయం, సాయంత్రం ప్రత్యేకంగా స్టడీ అవర్స్ ఏర్పాటు చేయాలని, చదువు లో వెనుకబడిన విద్యార్థులు కుంగి పోకుండా బాగా చదివి ఉత్తీర్ణులు అయ్యే విధంగా ప్రయత్నించాలని ప్రయత్నిస్తే ఏదైనా సాధ్యం అవుతదని సూచించారు. విద్యార్థుల తెలుగు చూచిరాత కాపీలలో రైటింగ్ మంచిగా రాస్తున్నారని పలువురిని మెచ్చుకున్నారు. విద్యార్థులతో తెలుగు పాఠం చదివించగా విద్యార్థులు బాగా చదవటంతో అభినందించారు. గ్రౌండ్‌లో మాక్ డ్రిల్ ప్రాక్టీస్ చేస్తున్న ఆరవ తరగతి విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటిస్తు మధ్యాహ్నం భోజనం మంచిగా పెడుతున్నారా అని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఏమైనా అత్యవసర సమస్యలు ఉంటే తెలియపరచాలని ఉపాధ్యాయులకి సూచించారు. ఈ కార్యక్రమంలో యంఈఓ శాంతయ్య ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్, దుర్గాప్రసాద్, నర్సయ్య పాల్గొన్నారు.



అమరుల ఆశయాలను సాధించాలి

- **సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు**

నవతెలంగాణ-గరిడేపల్లి

ప్రజాసమస్యల కోసం నిరంతరం పాటుపడి అసువులు బాసిన అమరుల ఆశయాలను సాధించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని వెలిదండ గ్రామంలో యానాల నరసయ్య ఎనిమిదవ వర్ధంతి సభలో మంగళవారం ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ ప్రాంత సమస్యల పరిష్కారం కోసం ఎంతోమంది కమ్యూనిస్టు ఉద్యమ నేతలు పోరాటాలు చేసి ప్రజల పక్షాన నిలిచిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఉద్యమంలో పోరాటాలలో చురుకైన పాత్ర పోషించి ఎంతోమంది నాయకులు అమరులైన వారిలో యానాల నరసయ్య ఉన్నారని తెలిపారు. వారి ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని ఆయన కోరారు. మొదట ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు షేక్ యాకూబ్, దుగ్గి బ్రహ్మం, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బోయిళ్ళ నవీన్, మండల కమిటీ సభ్యులు యానాల సోమయ్య తుమ్మల సైదయ్య, దోసపాటి బిక్షం, బోయిళ్ళ అర్జున్, బొల్లేపల్లి శ్రీను, యానాల సుశీల, మండవ సైదులు, దోసపాటి సుధాకర్, వెంకన్న, వెలిదండ మాజీ సర్పంచి మా శెట్టి అంజయ్య, యానాల బిక్షమయ్య, ములకలపల్లి కాశయ్య, కమల, రాంబాబు, ప్రసాద్, కిరణ్, గోపి, సైదిరెడ్డి, భాషయ్య, లక్ష్మయ్య, వీరయ్య, సైదులు పాల్గొన్నారు.

దామన్నకు శుభాకాంక్షలు తెలిపిన దశరథ

నవ తెలంగాణ-సూర్యాపేట



నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసినట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు పంతంగి దశరథ గౌడ్ తెలిపారు. మంగళవారం హైదరాబాద్ బంజారాహిల్స్‌లో దామన్నతో పాటు ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, పిసిసి సభ్యులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డిలను కలిసి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలియజేశారు. వారివెంట సీనియర్ కాంగ్రెస్ నాయకులు సయ్యద్ తన్వీర్ హుస్సేన్ ,కొడకండ్ల ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సేవలందించడంలో వార్డు అధికారులు ముందుండాలి

- **మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, కమిషనర్ శ్రీనివాస్**

నవ తెలంగాణ-సూర్యాపేట

నూతనంగా వచ్చిన వార్డు అధికారులు తమ సేవలను పట్టణ ప్రజల కోసం ఉపయోగించి పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాస్ లు అన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన వార్డు అధికారుల ఒక్కరోజు శిక్షణ కార్యక్రమంలో వారు మాట్లాడారు. కార్యాలయానికి చెందిన సెక్షన్ అధికారులు వారి విభాగంలకు సంబంధించిన వార్డ్ అధికారులు చేయవలసిన పనుల గురించి ఈ సందర్భంగా శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇఇ యం.కిరణ్, డిఇ సత్యారావు, సానిటరీ ఇన్స్పెక్టర్ సారగాండ్ల శ్రీనివాస్, ఆర్వో కళ్యాణి, ఎఇ తిరుమలయ్య, జూనియర్ అస్సిటెంట్లు ఎం.డీ.గౌసుద్దీన్, ఎ న్ ఎ న్ ఆ ర్ . ప్ర సా ద్ , ప్రభుకుమార్, మనోజ్,హెల్త్ అస్సిటెంట్ సురేష్, సతీష్, వసుంధర పాల్గొన్నారు.

సివిల్ సప్లై హమాలీల అరెస్టులు దారుణం

- **సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వరు**

నవ తెలంగాణ-చివ్వెంల



రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 1 నుంచి సివిల్ సప్లై హమాలీ కార్మికుల సమ్మెను రాష్ట్ర ప్రభుత్వం పోలీసులను ఉపయోగించి అక్రమ అరెస్టులు చేసి బీహార్ కార్మికులతో ఎగుమతి దిగుమతి చేయించడం దుర్మార్గమని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రంలోని సివిల్ సప్లై గోదాం వద్ద దీక్ష చేపట్టిన హమాలీలను అరెస్టుచేసి మండల పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం నెమ్మాది మాట్లాడుతూ.. పెరిగిన రేట్ల ఒప్పందం ప్రకారం జీవో విడుదల చేయకపోవడంతో సమ్మె చేయాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ప్రజాపాలన ఉంటుందని చెప్పి అధికారములోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజాఉద్యమాలపై నిర్బంధం చేస్తూ అక్రమ అరెస్టులు చేస్తుందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల కాలంలో జరిగిన ఆశ, అంగన్వాడీ, గ్రామ పంచాయతీ, మధ్యాహ్న భోజనం కార్మికులు, మున్సిపల్ కార్మికుల పోరాటాలను నిర్బంధంగా అణిచి వేసిందని చెప్పారు. ఇప్పుడు సివిల్ సప్లై హమాలీ కార్మికుల న్యాయమైన పోరాటాన్ని ప్రభుత్వము అర్థం చేసుకొని పెంచిన రేట్లు జీవో విడుదల చేయకుండా కావాలనే పెండింగ్ పెట్టిందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సివిల్ సప్లై హమాలీ కార్మికులకు కనీస వేతన జీవో విడుదల చేయాలనీ, విద్యార్థులకు, అంగన్వాడీ సెంటర్లకు, రేషన్ డీలర్లకు, ప్రభుత్వ హాస్టల్ కు సరఫరా చేయాడానికి కలిగే ఇబ్బందులకు ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని పేర్కొన్నారు. పియస్ఎం జిల్లా కార్యదర్శి వేల్పుల వెంకన్న, హమాలీ సంఘం అధ్యక్షుడు అమ్మయ్య, ఉపాధ్యక్షుడు ఏసు, నవీన్, రాంబాబు, నాగరాజు, వరుణ్, కత్తుల లక్ష్మణ్, వీరన్న, రమేష్, రవి, వినోద్, దేవి, శివ, మధు, శాంలా,రమేష్, వర ప్రసాద్, గోగుల శ్రీను పాల్గొన్నారు.

మున్సిపల్ సాధారణ సమీక్షా సమావేశం

నవతెలంగాణ-తిరుమలగిరి



తిరుమలగిరి మున్సిపాలిటీ కార్యాలయంలో మంగళవారం మున్సిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయ రాములు అధ్యక్షతన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ నిర్వహించిన సమీక్షా సమావేశానికి ముఖ్య అతిథిగా తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేలు హాజరైనారు. అనంతరం నిర్వహించిన సమీక్షాసమావేశంలో రూ.30 కోట్ల నిధులతో నడుస్తున్న టీయూఎఫ్ఐడీసీ పనులపై సమీక్షించారు. అలాగే అమృత్ పథకం కింద రూ.30 కోట్లతో కొనసాగుతున్న పనులపై సమీక్షించారు. పారిశుధ్య సిబ్బంది సమస్యలను పరిష్కరించడం జరిగింది. మున్సిపాలిటీ పరిధిలో త్రాగు నీటి సమస్యపై చర్చించారు. వాటితో పాటు వివిధ పనులపైన, సమస్యలపైన సమీక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్, కౌన్సిలర్లు, ఇఇ నల్గొండ డివిజన్ జి.సత్యానారాయణ, ఎమ్మార్వో ఎంపిడిఓ, ఏఎంసి, ఏఇ కార్యాలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అనుమతుల్లేని ఆస్పత్రులపై కఠిన చర్యలు



- **జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.కోటచలం**

నవ తెలంగాణ-సూర్యాపేట

జిల్లాలో అనుమతులు లేకుండా ఆసుపత్రులు నిర్వహిస్తే హాస్పిటల్స్‌పై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.కోటచలం అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పలు ప్రయివేట్ ఆస్పత్రులలో ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించి మాట్లాడారు. ప్రతి ఆసుపత్రిలో అర్హత పొందినటువంటి డాక్టర్స్ మాత్రమే విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. అదేవిధంగా శిక్షణ పొందినటువంటి సిబ్బంది మాత్రమే సేవలు నిర్వహించాలని తగినటువంటి సర్టిఫికెట్స్ పొంది ఉన్నవారై ఉండాలని కోరారు. ప్రతి ఒక్క హాస్పిటల్లో బయో మెడికల్ వేస్టేజ్, పొల్యూషన్ బోర్డ్ సర్టిఫికెట్, ఫైర్ ఎక్విప్మెంట్ ట్రీట్మెంట్ ధరల పట్టిక ఖచ్చితముగా ఉండి తీరాలని పేర్కొన్నారు బెడ్స్ నిర్వహణ పరిమితి సక్రమంగా నిర్వహించాలన్నారు. ల్యాబ్ ఫార్మసీ తనిఖీ నిర్వహించి సూచనలు ఇచ్చారు. ఆసుపత్రి అనుమతి పత్రాలను సకాలంలో రెన్యువల్ చేపించుకోవాలని లేనిచో శాఖపరమైన జరిమాణా రూ.50వేలకు పైగా విధించబడునని హెచ్చరించారు. చికిత్స పొందుతున్న రోగులను పొందుతున్న వైద్య సదుపాయాల పై వారితో మాట్లాడారు. ప్రైవేట్ ఆసుపత్రులలో మేనేజింగ్ డైరెక్టర్, డాక్టర్, సిబ్బంది ఏ ఒక్కరూ మారిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అనుమతి పొందాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో కే..మనోహర రాణి తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-ఆత్మకూరు(ఎస్)

ఆత్మకూరు ఆదర్శ పాఠశాలలో ప్రవేశాలకు ఫిబ్రవరి 28లోగా విద్యార్థులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ పి శ్రీనివాస్ మంగళవారం కోరారు. 6 తరగతిలో 100 సీట్లు మిగిలిన తరగతులలో మిగిలిన సీట్లు కొరకు అడ్మిషన్ ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ప్రవేశ పరీక్షలను ఏప్రిల్ 13న పాఠశాలలో నిర్వహిస్తామని తెలిపారు.

25 నుండి సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలు

- **జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి పిలుపు**

నవ తెలంగాణ-సూర్యాపేట



సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఈనెల 25 నుండి 28 వరకు జరిగే సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక ఎంవిఎన్ భవన్‌లో నిర్వహించిన పార్టీ టూ టౌన్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేయాలని కుట్రలు చేస్తుందని విమర్శించారు. ఢిల్లీలో రైతాంగం పండించిన పంటకు మద్దతు ధర ఇవ్వాలని ఉద్యమాలు నిర్వహిస్తుంటే మోడీ పట్టించుకోకపోవడం దుర్మార్గం అన్నారు. గత సంవత్సరం రైతు వ్యతిరేక నల్ల చట్టాలపై పోరాటాలు నిర్వహించిన సందర్భంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. పట్టణంలోని అనేక వార్డుల్లో రోడ్ల మరమ్మతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అంతర్గత రోడ్లు సిసి రోడ్ల నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సిపిఐఎం రాష్ట్ర మహాసభలలో చర్చించి భవిష్యత్తు పోరాటాలకు రూపకల్పన చేస్తామని తెలిపారు. టూ టౌన్ కమిటీ సభ్యులు బోళ్ల వెంకట్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో టూ టౌన్ కార్యదర్శి పిండిగ నాగమణి, టూ టౌన్ కమిటీ సభ్యులు బత్తుల వెంకన్న, ఉయ్యాల నగేష్ ముక్కెర్ల వెంకన్న, కామ్రేడ్ శ్రీనివాస్, ఇరుగు రమణ తదితరులు పాల్గొన్నారు.



మఠంపల్లి: ఈనెల 25 నుండి 28 వరకు సంగారెడ్డి పట్టణంలో జరిగే సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని ఆపార్టీ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా పాండు నాయక్, మండల కార్యదర్శి మాలోతు బాలు నాయక్‌లు అన్నారు. మంగళవారం మహాసభ కరపత్రాలు విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ ఉద్యమాల దిక్సూచి, పోరాటాల సారథి, కష్టజీవుల గొంతుక సీపీఐ(ఎం) ఒక్కటే అన్నారు. రాష్ట్రంలో పార్టీ అనేక జిల్లాలో ఇళ్ల స్థలాల పోరాటం చేస్తుందన్నారు.ఆదివాసుల అటవీ హక్కులకై పోరాటం నడిపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు సయ్యద్ రన్ మియా, పొడి శెట్టి రాము, ఎం రాజు, పగడాల జయరాజు, బాలు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-తిరుమలగిరి



మండలనికి చెందిన 15 మంది లబ్దిదారులకు రూ.10.57లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే మందుల సామేలు లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, మండల అధ్యక్షులు ఎల్సోజు నరేష్, నాయకులు ధరావత్ జుమ్మిలాల్, పేరాల వీరేష్, శాగంటి రాములు, పత్తేపురం సుధాకర్, హీరు నాయక్, అబ్బాస్, రామోజీ నాయక్, కౌన్సిలర్ ప్రియలత రాము గౌడ్ పాల్గొన్నారు.

హమాలీ కార్మికుల అరెస్టు అప్రజాస్వామికం

హమాలీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యాం సుందర్



నవతెలంగాణ-తుంగతుర్తి


పెంచిన కూలీ రేట్ల జీవోను అమలు చేయాలని గత కొన్ని రోజులుగా సివిల్ సప్లై కార్యాలయం ముందు శాంతియుతంగా ధర్నా చేస్తున్న హమాలీలను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం అప్రజాస్వామికమని సివిల్ సప్లై హమాలి యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొంకూరి శ్యామ్ సుందర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో అరెస్టు అయిన సందర్భంగా మాట్లాడారు. బీహార్ కూలీలతో సివిల్ సప్లై అధికారులు పనిచేయించడం పట్ల విచార వ్యక్తం చేశారు. తరతరాలుగా జీవనోపాధిగా హమాలీ వృత్తిని చేపట్టి జీవనోపాధిని పొందుతున్నామని తెలిపారు.ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి పెంచిన కూలి రేట్ల జీవోలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఆర్ఓఆర్ 2024 చట్టంపై రైతుల ఆశలు

- **సాదా బైనామకు లభించనున్న మోక్షం**

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా తెల్ల కాగితాలపై రాసుకొని కొనుగోలు చేసిన భూములకు పట్టాలు లేకుండా ఎదురుచూస్తున్న రైతులకు ఇటీవల శాసనసభలో ప్రవేశపెట్టిన నూతన చట్టంతో పరిష్కారం లభించనుంది. జిల్లా వ్యాప్తంగా సాదా బైనామాల రూపంలో వేల మంది రైతులు గత కొన్ని సంవత్సరాల క్రితం నుండి భూములు కొనుగోలు చేసి అనుభవిస్తున్నారు. అయితే వారి వద్ద సరైన రికార్డు లేని కారణంగా ప్రభుత్వం వారిని పట్టాదారు రైతులుగా గుర్తించడం లేదు. రెవెన్యూ రికార్డుల్లో వీరి పేర్లు లేకపోవడంతో భూహక్కుదారులుగా గుర్తించటానికి ప్రభుత్వం ఒప్పుకోవటం లేదు. అప్పట్లో భూరికార్డుల్లోని పట్టా భూములు విక్రయించిన వారి పేర్ల మీదనే కొత్త పాస్ పుస్తకాలు కూడా వచ్చాయి. గతంలో వీరు పూర్వీకులు భూములను విక్రయించగా ప్రస్తుతం ఆ భూములు తమవే అంటూ భూములు విక్రయించిన వారి వారసులు భూములను కొన్న వారిని ఆందోళనకు గురి చేస్తున్నారు. ఈ విషయంలో వాదోపవాదాలు జరిగి గ్రామీణ ప్రాంతంలో పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీలు కూడా జరుగుతున్నాయి. పోలీస్ స్టేషన్లో కూడా కేసులు నమోదు అవుతున్నాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పట్లో సాదాబైనామలను క్రమబద్ధీ కరించారని నిర్ణయించింది. 2014 జూన్ రెండవ తేదీలోగా తెల్ల కాగితాలు సాదా బైనామలపై క్రయ విక్రయాలు జరిపిన రైతుల దరఖాస్తులకు చట్టబద్ధత కల్పించి పాస్ పుస్తకాలు జారీ చేయాలని అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్ణయించింది. 2021 అక్టోబర్‌లో ప్రకటన జారీ చేసి నవంబర్ 10 వరకు దరఖాస్తులను సైతం స్వీకరించింది. నాలుగేళ్లయిన సదరు దరఖాస్తుల్లో ఎలాంటి పురోగతి లేక సంక్షేమ పథకాలకు కొన్నవారు దూరమయ్యారు. వీటిని పరిష్కరించడానికి అప్పట్లో క్యాబినెట్ సబ్ కమిటీని కూడా సబ్ కమిటీని ఏర్పాటు చేసినప్పటికీ ఎటువంటి నివేదిక ఇవ్వకుండగానే ఉపయోగం లేకుండానే పోయిందని పలువురు అంటున్నారు. ధరణి అమల్లోకి రావడంతో సాదా బైనామాల విషయంలో ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని తెలుస్తుంది. అప్పట్లో క్రమబద్ధీకరణ కోసం వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ జరిపి ఎలాంటి వివాదాలు లేని దరఖాస్తులను మాత్రమే ప్రభుత్వం పరిశీలనకు ఉంచినట్లు తెలుస్తుంది. ఈ దశలో సాదా బైనామాలకు చట్టబద్ధత కల్పించే అంశంలో ఎదురవుతున్న అడ్డంకులన తొలగించడంతోపాటు వీటి పరిష్కారానికి భూభారతిలో ప్రత్యేక ఆప్షన్స్ ఇస్తేనే మార్గం సుగమమవుతుందని రెవెన్యూ అధికారులు అభిప్రాయపడుతున్నారు. ఉమ్మడి జిల్లాలో గతంలో వచ్చిన దరఖాస్తులు నల్లగొండ జిల్లాలో 28,314 దరఖాస్తులు రాగా, సూర్యాపేట జిల్లాలో 18,545 యాదాద్రి జిల్లాలో 7,962 దరఖాస్తులు వచ్చాయి. ఇప్పటికైనా ప్రభుత్వం వీటిపై ప్రత్యేక దృష్టి సారించి సాదా బైనామ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి కొన్న వారి పేరిట ఆ దరఖాస్తులను ఎక్కించి పట్టా పాస్ పుస్తకాలను జారీ చేస్తేనే ప్రభుత్వము నుండి అమలు అయ్యే సంక్షేమ పథకాలు కొన్నవారికి అందుతాయి ఆర్డీవో స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి భూములు కొనుగోలు చేసిన వారి పేరిట బాధలాయించాలని గ్రామీణ ప్రాంతంలో సాదా బైనామాల కింద క్రయవిక్రయాల చేసిన పలువురు రైతులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేసి సాదాపైనమాల ప్రకారం కొన్నవారికి భూములను బదిలాయించకపోతే గ్రామీణ ప్రాంతంలో రైతుల మధ్య ఘర్షణలు జరిగే అవకాశం కూడా ఉంది.



బీజేపీ మాజీ ఎంపీ రమేశ్‌బిధురీ వ్యాఖ్యలు సిగ్గుచేటు

● కాంగ్రెస్ మండల మహిళ అధ్యక్షురాలు గాదె శోభారాణి

నవతెలంగాణ-రామన్నపేట



వయానాడ్ ఎంపీ ప్రియాంకగాంధీపై బిజెపి మాజీ ఎంపీ రమేశ్‌బిధురీ చేసిన అనుచిత వ్యాఖ్యలు సిగ్గుచేటని, వెంటనే బీజేపీ నుంచి సస్పెండ్ చేయాలని కాంగ్రెస్ మండల మహిళ అధ్యక్షురాలు గాదె శోభారాణి డిమాండ్ చేశారు. మంగళవారం ఆమె స్థానికంగా మాట్లాడారు.ఎంపీ ప్రియాంకగాంధీపై బీజేపీ మాజీ ఎంపీ రమేష్ బిధురి చేసిన అనుచిత వ్యాఖ్యలు చాలా సిగ్గుచేటుగా ఉన్నాయన్నారు. బీజేపీ నాయకులకు మహిళల పట్ల ఎలాంటి గౌరవం ఉందో ఆయన వ్యాఖ్యలతోనే అర్థం చేసుకోవచ్చున్నారు.నాడు ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ హయాంలో గానీ, సీఎం రేవంత్‌రెడ్డి హయాంలోగానీ కాంగ్రెస్ మహిళలకు బ్రహ్మారథం పడుతుందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మాత్రం మహిళలను కించపరుస్తూ, మహిళలను స్వేచ్ఛగా నిర్భయంగా తిరిగే పరిస్థితి లేకుండా చేస్తున్నారని ఆమె మండిపడ్డారు.

మంచు పొరలను చీల్చుకుంటూ ఉదయిస్తున్న భానుడు

నవతెలంగాణ-రామన్నపేట

నేటిచిత్రం



రామన్నపేట మండల కేంద్రంలో మంగళవారం ఉదయం ఏడున్నరగంటలకు ఆకాశం మంచుతెరలతో (పొరలతో) కప్పబడి ఉండగా మంచుతెరలను చీల్చుకుంటూ భానుడు ఉదయించాడు.మంచుపొరలన్నీ నీటి బిందువులుగా మారి నేల రాలి పోయాయి.అంతులోనే మంచు తెరలు తొలగి భానుడు ధగధగా మెరుస్తూ తన ప్రయాణాన్ని కొనసాగించాడు.

మొగిలిపాక ప్రకాష్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-భువనగిరి



మూడురోజుల కింద ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్ కంపెనీలో జరిగిన ప్రమాదంలో గాయపడ్డ మొగిలిపాక ప్రకాష్‌ను మాజీ ఎమ్మెల్యే సునీత యశోధ ఆస్పత్రిలో మంగళవారం పరామర్శించారు. అతని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి సంబంధిత డాక్టర్లు డాక్టర్‌కమలేష్, డాక్టర్ శ్రీనివాస్‌తో మాట్లాడి ఆరోగ్యపరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఇంటర్నల్ ఇంజురీస్ (గాయాలు) ఏమీ లేవని, బాడీ అంతా సిటీస్కాన్ చేయించామని,కాలిన గాయాలకు ప్లాస్టిక్ సర్జరీ చేస్తామని డాక్టర్లు వివరించారు. ప్రకాష్ త్వరలోనే కోలుకుంటాడని తెలిపారు. తుఫాన్ రామాజీపేట సర్పంచ్ మొగలిపాక రమేష్ మూడు రోజులుగా పేషెంట్‌తోనే ఉంటూ కావాల్సిన సేవలందిస్తున్నారని తెలిపారు.

రైతుకు మద్దతుగా బీఆర్ఎస్ నిరసన ర్యాలీ

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

రైతన్నకు మద్దతుగా మంగళవారం యాదగిరిగుట్ట పట్టణంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ, రోడ్డుపై ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య మాట్లాడుతూ రైతు భరోసా కింద రూ.15 వేలను రైతులకు అందజేస్తామని ఎన్నికల సమయంలో హామీనిచ్చి, నేడు మాటమార్చి కేవలం రూ. 12 వేలివ్వడంలో సవాలక్ష షరతులను పెట్టి జనవరి 26న రైతు భరోసా మోసానికి అధికారికంగా తెరలేపుతున్నారని మండిపడ్డారు.రైతుభరోసాపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీరు పట్ల రైతులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని తెలిపారు.ఉద్యానవన రైతులు, ఉద్యోగులకు రైతు భరోసాను ఇవ్వడం పట్ల స్పష్టత లేదన్నారు. ఎవరిని మోసం చేసేందుకు ఇన్ని హామీలిచ్చారో చెప్పాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గట్టేక్కేందుకు మాత్రమే రైతుభరోసా నిర్ణయం తీసుకుందన్నారు.రైతుభరోసాపై స్పష్టమైన హామీనివ్వకుండా కాంగ్రెస్ నేతలను ఎక్కడిక్కడ అడ్డుకుంటామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు మిట్ట వెంకటయ్య, పట్టణ సెక్రెటరీ జనరల్ పాపట్ల నరహరి, బీఆర్ఎస్ బీసీ సెల్ మండల అధ్యక్షులు కవిడే మహేందర్, బుడిగే నర్సింహారావు, గుండ్లపల్లి వెంకటేశ్‌గౌడ్, ఆరే శ్రీధర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



జిల్లాకేంద్రంలో టెక్నికల్ కోర్సులు నిర్వహిస్తున్నాం

● జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

జిల్లాకేంద్రంలోని టెక్నికల్ కోర్సు- సర్టిఫికేట్ పరీక్షలు జనవరి 11వ తేదీ నుంచి 17వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని జిల్లా విద్యాశాఖాధికారి సత్యనారాయణ మంగళవారం తెలిపారు.ఈ పరీక్షల నిర్వహణకై జిల్లాకేంద్రంలోని రెండు సెంటర్లలో నిర్వహిస్తారని, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బీచ్ మహల్లా, ప్రభుత్వ ఉన్నత పాఠశాల (జూ., కా), భువనగిరి.డ్రాయింగ్ లోయర్ అండ్ హయ్యర్, టైలరింగ్ ఎంబ్రాయిడింగ్‌లో లోయర్ అండ్ హయ్యర్ పరీక్షలు నిర్వహించనున్నట్టు తెలిపారు. పరీక్షలు రాసే అభ్యర్థులు హాల్ టికెట్ డౌన్‌లోడ్ చేసుకుని పరీక్షలకు హాజరు కావాలని, పూర్తి వివరాలకు ఏసిజిఈ కె రఘురాంరెడ్డి సెల్ : 9912096416 ను సంప్రదించాలని కోరారు.

టీయూటీఎఫ్ డైరీ, క్యాలండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-భువనగిరి



టీయూటీఎఫ్ డైరీ, క్యాలండర్ అడిషనల్ డైరెక్టర్ నారెడ్డ .ప్రశాంత్ రెడ్డి చే ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లచ్చుమల్ల వెంకన్న మాట్లాడుతూ పెండింగ్ మెడికల్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలని, హెల్త్‌కార్డులు మంజూరు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్థిక కార్యదర్శి పాల్వంచ హరికిషన్, కార్యదర్శి కుంచం నర్సింహులు, జిల్లా ఉపాధ్యక్షులు మేకల సూరిబాబు, కల్పన, ప్రతిభా భాషిణి, సంగెం రవి, సంగీశెట్టి రవీందర్ పాల్గొన్నారు.

పిట్టల బాలరాజు జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-భువనగిరి



తెలంగాణ స్టేట్ సేవదల్ సెక్రెటరీ పిట్టల బాలరాజు జన్మదిన వేడుకల సందర్భంగా మంగళవారం పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడారు. అన్ని విధాలుగా ప్రజలకు సేవాజేయడానికి ముందుంటామన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నజీమ సలాఉద్దీన్.జిల్లా సేవదల్ ఉపాధ్యక్షుడు, ధర్మకర్త సోమ రవీందర్‌రెడ్డి, ఓబీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు కల్యా నాగరాజు, కాంగ్రెస్ నాయకులు రామంజి పాల్గొన్నారు.

గ్రంథాలయాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తా

నవతెలంగాణ-భువనగిరి

జిల్లాలోని గ్రంథాలయాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని రాష్ట్ర గ్రంథాలయాలల పరిషత్ చైర్మెన్ రియాజ్ అన్నారు.మంగళవారం మంగళవారం పరిషత్ చైర్మెన్, డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ లైబ్రరీస్ వారు జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మెన్లు, సెక్రెటరీలతో జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ చైర్మెన్ అవైస్‌రెహమాన్ చిస్తి మాట్లాడుతూ జిల్లా గ్రంథాలయాల్లో నెలకొన్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. సానుకూలంగా స్పందించిన రాష్ట్ర గ్రంథాలయాల పరిషత్ చైర్మెన్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

పెండింగ్ భూసమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-గుండాల

మండలంలో నెలకొన్న పెండింగ్ భూసమస్యలను పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు మద్దెపురం రాజు కోరారు.కోరారు.గుండాల మండలకేంద్రంలో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.ఏండ్ల తరబడిగా పెండింగులో ఉన్న ఫౌతి,ముటేషన్లు,ఆన్‌లైన్‌లో రికార్డుల్లో సవరణలు,మిస్సింగ్ సర్వే నెంబర్లు,నవాబుపేట రిజర్వాయర్ కింద కాల్వలకు రెండుసార్లు భూములు కోల్పోయిన రైతులు,భూనిర్వాసితులకు నష్టపరిహారం మొదలైన అన్ని రకాల సమస్యలు పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి రైతులకు న్యాయం చేయాలని కోరారు.నిరక్షరాస్యులు,వయోవృద్ధులు,మహిళలు అనేక మంది తమ భూమి రికార్డులును సరిచేయాలని ప్రతినిత్యం తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కొత్త ప్రభుత్వం ఏర్పడి ఏడాదవుతున్నా భూ సమస్యలు పరిష్కారం కావడం లేదని విమర్శించారు.

గ్రామాల అభివృద్ధి దివిస్ లక్ష్యం

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్



చౌటుప్పల్ మండలం స్వాములవారి లింగోటం గ్రామంలో దివిస్ యజమాన్యం చేస్తున్న కృషి మరువలేమని గ్రామ ప్రత్యేక అధికారి ఆర్‌డబ్ల్యూఎస్ అసిస్టెంట్ ఇంజనీర్ విశాల్‌రెడ్డి అన్నారు.సీసీరోడ్డు నిర్మాణానికి రూ.54.30 లక్షలతో దివిస్ డీజీఎం పెండ్యాల సుధాకర్‌రావుతో కలిసి మంగళవారం శంకుస్థాపన చేశారు.గ్రామంలో 5.36లక్షలతో మంచినీటి సదుపాయం కోసం వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి దివిస్ చేస్తున్న కృషి మరువలేమన్నారు.గ్రామాల అభివృద్ధి దివిస్ యజమాన్యం సీఎస్ఆర్ నిధులతో రూ.కోట్లు ఖర్చు చేసిందన్నారు.దివిస్ సహకారం మరింతగా కొనసాగాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు ఉప్పు భద్రయ్య, సింగిల్ విండో వైస్‌చైర్మెన్ చెన్నగోని అంజయ్యగౌడ్, పంచాయతీ కార్యదర్శి బి. జ్యోతి దివిస్ ప్రతినిధులు బి.కిషోర్‌కుమార్,బి.గోపి, వి.వంశీ పాల్గొన్నారు.

భూమిలేని వ్యవసాయ కార్మికులకు రూ.12వేలివ్వాలి

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం



భూమిలేని వ్యవసాయ కార్మికులందరికీ రూ.12 వేలు ఇవ్వాలని సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శివర్గసభ్యులు నాయకులు జి. శ్రీనివాసచారి,సీపీఐ నాయకులు బచ్చగోని గాలయ్య డిమాండ్ చేశారు.మంగళవారం మండల కేంద్రంలోని అమరవీరుల స్మారకభవనంలో చింతకాయల నర్సింహ అధ్యక్షతన నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ జాబ్ కార్డు ద్వారా వంద రోజులు పని పొందిన కుటుంబాలకు ఆధార్ కార్డు,పట్టా పాస్‌బుక్ ఆధారంగా రూ.12వేల స్కీం ఎంపిక చేస్తున్నట్లు వస్తున్న వార్తలపై ప్రభుత్వం వివరణ ఇవ్వాలని కోరారు.తద్వారా లబ్దిదారులను కుదించే చర్యలకు స్వస్తి చెప్పి గ్రామ సభల ద్వారా అర్హులైన వ్యవసాయ కూలీలను ఎంపిక చేయాలన్నారు. వ్యవసాయ కార్మిక సంఘాలతో అఖిల పక్షాలతో సమావేశాలను నిర్వహించి వ్యవసాయ కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.కొత్తగా జాబ్ కార్డు ఇచ్చి పని దినాలను పెంచాలన్నారు.తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు.సంవత్సరానికి 150 రోజులు పని కల్పిస్తూ రోజుకు రూ.600 ఇవ్వాలన్నారు.భూమిలేని నిరుపేదలను గుర్తించి ప్రభుత్వ భూమిని ఇవ్వాలని కోరారు.ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం,రైతు సంఘం జిల్లా నాయకులు తుమ్మల నర్సిరెడ్డి,పల్లె మల్లారెడ్డి,సురవి కృష్ణమూర్తి,గాజుల అంజయ్య,కుక్కల అంజయ్య,బొడ్డుపల్లి లాలయ్య, బీఆర్ఎస్ ప్రజాసంఘాల నాయకులు శ్రీరాముల నర్సింహ, చిలువేరు భిక్షం,వృత్తి సంఘాల నాయకులు వి.యాదయ్య,మండలోజు విశ్వనాథం, ఆరుట్ల మల్లయ్య,కే.మల్లేష్, దోనూరు లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలి



● రైతు సంఘం రాష్ట్ర సహాయకార్యదర్శి మాటూరి బాలరాజుగౌడ్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

కాంగ్రెస్ సర్కార్ ఎన్నికల్లో రైతాంగానికి రైతు భరోసా కింద ఏటా ఎకరాకు రూ.15 వేలు ఇస్తామని హామీ ఇచ్చిందని ఆహామీని అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాటూరి బాలరాజుగౌడ్ డిమాండ్ చేశారు.మంగళవారం భువనగిరి మండలం బస్వాపురంలో రైతు సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించకపోవడం పెరుగుతున్న ఎరువుల పురుగు మందుల ధరలు , అప్పుల భారంతో రైతుల ఆత్మహత్యలకు కారణం అవుతుందని విమర్శించారు.ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్ కమిషన్ పంట ఉత్పత్తి ఖర్చుకు 50శాతం అదనంగా కలిపి కనీస మద్దతు ధరల చట్టం చేయాలని సిఫారసు చేశారని రైతుల ఆత్మహత్యల నివారణకు అప్పటి బీఆర్ ఎస్ ప్రభుత్వం రైతుబంధు అమలు చేసిందని పేర్కొన్నారు. రైతుల పంటలకు బోనస్ క్వింటాకు వరికి రూ.500 మొక్కజొన్న రూ.330 కందులకు రూ.400 సోయాబీన్ రూ.350,పత్తి రూ.475, జొన్నలు రూ.292 ప్రభుత్వం ప్రకటించిన విధంగా అమలు చేయాలని కోరారు. రైతుల హక్కుల సాధనకు రైతు సంఘంలో చేరి పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం మాజీ డివిజన్ కార్యదర్శి రాసాల వెంకటేశం, జిల్లా నాయకులు మచ్చ భాస్కర్, పులి లక్ష్మీనరసయ్య, ఉడుత రామచంద్రయ్య, రాసాల పెంటయ్య, ఉడుత రాఘవులు, ఉడుత వెంకటేశం, బొజ్జ అంజయ్య, రాసాల రాజ మల్లయ్య, వనగంటి బాలనర్సింహ, రాసాలభిక్షపతి, పులి రాంచందర్, కస్తూరి సత్తయ్య, రాంపల్లి రమేష్, రాంపల్లి సత్తయ్య పాల్గొన్నారు.

డ్రయినేజీ సమస్యను పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద అసంపూర్తిగా ఉన్న డ్రయినేజీని పూర్తిచేసి సమస్య పరిష్కరించాలని డిమాండ్‌చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులు అసంపూర్తిగా ఉన్న డ్రయినేజీని పరిశీలించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మున్సిపల్ అధ్యక్షులు దాసరి ప్రకాశ్ మాట్లాడారు. గత ఆగస్టు 2న కళాశాల ముందు తవ్విన డ్రయినేజీని ఇప్పటివరకు పూర్తిచేయకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర దుర్వాసనకు గురవుతూ అనారోగ్యాల పాలవుతున్నారని విమర్శించారు.ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ సమస్యను అధికారుల దృష్టికి అనేకసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తంచేశారు. వెంటనే డ్రయినేజీసమస్యను పరిష్కరించి, సీసీ రోడ్డు నిర్మాణం పూర్తిచేయాలని డిమాండ్‌చేశారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు 48 గంటల ఆమరణ నిరాహార దీక్షలు చేపడ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మున్సిపల్ కార్యదర్శి సాతిరి మనోజ్‌కుమార్, కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు అంజలి, కీర్తన, నాయకులు శ్రావణ్, అజేందర్, వరుణ్, శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు

మైనర్ విద్యార్థులు డ్రైవింగ్ చేయొద్దు

● జిల్లా మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఆనంద్ శ్యామ్‌ప్రసాద్

నవతెలంగాణ-చౌటుప్పల్



మైనర్ విద్యార్థులు డ్రైవింగ్ చేయకూడదని జిల్లా మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర ఆనంద్ శ్యామ్‌ప్రసాద్ తెలిపారు. మంగళవారం మున్సిపల్‌పరిధిలోని లక్కారంలోని వీవీఆర్ గార్డెన్స్‌లో జాతీయ రోడ్డు భద్రతామాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణకేంద్రంలోని ట్రినిటీ పాఠశాలలోని 8,9 తరగతుల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో ట్రాఫిక్ నియమాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు ఈ సంవత్సరం నెలరోజుల పాటు నిర్వహి ంచనున్నట్టు తెలిపారు. తల్లిదండ్రులకు హెల్మెట్ ధరించి వెళ్లే విధంగా విద్యార్థులు చెప్పాలని తెలిపారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని తెలిపారు. నేటి బాలలే రేపటి పౌరులని, కావునా బాల్యం నుంచే వారికి గంజాయి, మత్తు పానీయాలు, ర్యాష్ డ్రైవింగ్ వంటి వాటికి దూరంగా ఉండాలని అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు, గాంధీగ్లోబల్ ట్రస్టు సభ్యులు వెంకట్‌రెడ్డి, సీఐ మన్మథ్‌కుమార్, పాఠశాల చైర్మెన్ కేవీబీ.కృష్ణారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల, కౌన్సిలర్ కాసర్ల మంజుల, ట్రాఫిక్ ఎస్ఐలు, కానిస్టేబుళ్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడలతో విద్యార్థులకు బంగారు భవిష్యత్తు

నవతెలంగాణ-ఆలేరు టౌన్

క్రీడలతో విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఏర్పడుతుందని ఆరుట్ల ఫౌండేషన్ చైర్మెన్ ఆరుట్ల సుశీలాదేవి అన్నారు. ఆలేరు మండలకేంద్రంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో ఆరుట్ల కమలాదేవి రామచంద్రారెడ్డి జ్ఞాపకార్థం ఆరుట్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆలేరు నియోజకవర్గం నిర్వహిస్తున్న క్రీడలు 2 వ రోజుకు చేరుకున్నాయి.ఈ సందర్భంగా ప్రభుత్వ,ప్రయివేట్ పాఠశాలల బాలబాలికలకు 100 మీటర్స్ రన్నింగ్ , షాట్ పుటు, లాంగ్‌జంప్, కబడ్డీ , కోకో,వాలీబాల్, సెమీఫైనల్ కు వచ్చాయని క్రీడల నిర్వాహకులు తెలిపారు. నియోజకవర్గంలోని ఎనిమిది మండలాలకు చెందిన వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులని, క్రీడలలో పాల్గొనేందుకు సమయానికి సిద్ధంగా ఉంచారన్నారు. ఆరుట్ల కమల దేవి రామచంద్రారెడ్డి పేరా క్రీడలు జరుగుతుండడంతో క్రీడలు చూసేందుకు పెద్ద ఎత్తున పట్టణ ప్రజలు తరలివచ్చారు. క్రీడాకారులకు భోజనం, మంచినీటి సదుపాయం ఇతర సౌకర్యాలు కల్పించారు. క్రీడలతో శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం ఏర్పడుతుందన్నారు. ఈ సందర్భంగా ఆరుట్ల ఫౌండేషన్ చైర్మెన్ ఆరుట్ల సుశీలాదేవి క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడలలో రాణించి ఈ ప్రాంతానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. నేటి యువత రామచంద్రారెడ్డి, కమలాదేవి దంపతులను స్ఫూర్తిగా తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆరుట్ల ఫౌండేషన్ సభ్యులు శ్రీకాంత్‌రెడ్డి, మాధవి, అవినాష్‌రెడ్డి, క్రీడాల నిర్వాహకులు పూల నాగయ్య, గడసంతుల మధుసూదన్, మాదాని జోసెఫ్, భాస్కర్, దశరథ రెడ్డి, రీటా, బాలకృష్ణ ,విజయసాగర్ ప్రభుత్వ ప్రయివేట్ పాఠశాలల నుండి వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



సీఎం దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-మోటకొండూరు



బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ ఆ పార్టీ మండల అధ్యక్షులు తండ కృష్ణగౌడ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద సీఎం రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పన్నాల చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు అనంతుల పాండురంగారెడ్డి, సీనియర్ నాయకులు పీసరి తిరుమల్‌రెడ్డి, గడ్డం రమేష్, మండల ప్రధాన కార్యదర్శి ఆలేటి నాగరాజు, మండల కోశాధికారి నర్సిం హులు, మండల అధ్యక్షులు భూమండ్ల సతీష్, మండల సోషల్ మీడియా కన్వీనర్ శనిగారం ప్రదీప్, బూత్ అధ్యక్షులు జీవిలికపల్లి శ్రీను, పూర్మ తిరుమల్, పల్లె నరేష్, భూమండ్లమురళి, తదితరులు పాల్గొన్నారు.


నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మోటకొండూరు

మండలకేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య నూతన క్యాలెండర్‌ను యువజన కాంగ్రెస్ మండలఉపాధ్యక్షులు జూకంటి మధు ఆధ్వర్యంలో మంగళవారం ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ పచ్చిమట్ల మదార్‌గౌడ్, డైరెక్టర్ తండ పాండురంగం, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు భూమండ్ల అశోక్,కొల్లూరి యాదగిరి,కొల్లూరి భిక్షపతి, కురుమ సంఘం అధ్యక్షులు బాల్ద సిద్ధులు, మాజీ ఎంపీటీసీ బాల్ద రామకృష్ణ , భూమండ్ల శ్రీనివాస్, బుగ్గ కొమురయ్య,భూమండ్ల ఇస్తారి, బుగ్గ సిద్ధులు, వడ్డేబోయిన శ్రీనివాస్, బొలగాని జంగాలు, లోడే మల్లేష్, సీస ఇస్తారి, కట్కూరి రఘు, జినుకల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నాయకులు వట్టిపల్లి మధు, బాల్ద మధు, గవ్వల సిద్ధులు,కొల్లూరి రంజిత్, రేగు మణికంఠ,భూమండ్ల ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గూండాల దాడి అమానుషం

నవతెలంగాణ-బొమ్మలరామారం




నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై కొందరు కాంగ్రెస్ గూండాల దాడి చేయడం అమానుషమని,దాడిని ఖండిస్తున్నామని బీజేపీ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు పకీర్ రాజేందర్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలో మంగళవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలపడంతో పాటు సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు రవిశంకర్, బైరవని మహేష్‌గౌడ్,మాజీ మండల్ ప్రెసిడెంట్ ఆనంద్‌గౌడ్, యువమోర్చా నాయకులు గుర్రం ప్రవీణ్‌రెడ్డి,నర్సింహాగౌడ్, ఎల్లబోయిన భాస్కర్, మండల కిసాన్ మోర్చా నాయకులు నరసింహారెడ్డి, భరత్, సతీష్ యాదవ్ పాల్గొన్నారు.

రాజపేట : బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై దాడిని నిరసిస్తూ ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, బీజేపీ పట్టణ అధ్యక్షులు సాధన భోజన శంకర్ ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని గాంధీ చౌరస్తా వద్ద నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్‌గౌడ్, మండల నాయకులు మేకల రమేష్, గవ్వల సిద్దేశ్వర్, పటోజు శ్రీధర్, సాధబోయినశంకర్, బీరప్ప, కోయ ఉపేందర్, శ్రీహరి, చిందంవేణు, శ్రీహరి, సంగెం వేణు, వెంకటేష్, గణేష్‌నాయక్, రంగ నరేష్‌గౌడ్, పోచగల్లబాబు,నాగపురిబాబు పాల్గొన్నారు.

ఐటీఐ దగ్గర అండర్ పాస్ కోసం పోరాటాన్ని కొనసాగిస్తాం

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

భువనగిరి ప్రభుత్వ ఐటీఐ దగ్గర నేషనల్ హైవే దాటడానికి అండర్‌పాస్ నిర్మాణం చేసేవరకు పోరాటాన్ని కొనసాగిస్తామని అండర్ పాస్ నిర్మాణ సాధన కమిటీకన్వీనర్ సిల్వేరు ఎల్లయ్య, కో- కన్వీనర్లు మందడి సిద్ధారెడ్డి, కంచి మల్లయ్య తెలియజేశారు. మంగళవారం అండర్ పాస్ నిర్మాణ సాధన కమిటీ ఆధ్వర్యంలో భువనగిరి మండల పరిధిలోని చందుపట్ల గ్రామంలో సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎల్లయ్య, సిద్ధారెడ్డి, మల్లయ్య మాట్లాడుతూ ఈనెల 20న కలెక్టర్ కార్యాలయం ముందు అండర్‌పాస్ నిర్మాణం వెంటనే చేపట్టాలని, ప్రమాదంలో చనిపోయిన కుటుంబాలకు రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, ప్రమాదంలో గాయపడి వికలాంగులైన వారికి నష్టపరిహారం ఇవ్వాలని నిర్వహిస్తున్న ధర్నాలు ప్రజలు పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఇప్పటికైనా పాలకులు ప్రజల ప్రాణాలు కాపాడడానికి బాధ్యత తీసుకోవాలనిసూచించారు.రోడ్డు నిర్మాణం జరిగన నుండి అనేకమంది ప్రాణాలు పోగొట్టుకున్నారని ,మరిన్ని ప్రాణాలు పోకుండా ప్రభుత్వం బాధ్యత తీసుకొని అండర్‌పాస్ నిర్మాణం వెంటనే చేపట్టాలని సూచించారు. అనంతరం గ్రామ అధ్యక్షులుగా భువనగిరి రాములు, ఉపాధ్యక్షులుగా ఆర్.భాగ్య, కార్యదర్శిగా వై.జనార్ధన్, సహాయ కార్యదర్శిగా ఈ.లక్ష్మీనర్సయ్యలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రమేష్, కిష్టయ్య సుందరమ్మ, యాదగిరి, దానయ్య భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.



విద్యార్థులకు గురుకుల మెటీరియల్‌ను అందజేసిన విపంచి

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని వెల్లంకి గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని 4వ తరగతి చదువుతున్న విద్యార్థులకు విపంచి ఫౌండేషన్ వారు గురుకుల మెటిరీయల్‌ను మంగళవారం అందజేశారు.ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కే.శేఖర్,ప్రధానోపాధ్యాయులు పల్లె మోహన్‌రెడ్డి మాట్లాడారు.ఫౌండేషన్ వారు ఇలాంటి గొప్ప కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావడంతో పాటుగా, పేద విద్యార్థులకు సహకారం సహాయం అందించిన వారవుతారన్నారు. విపంచి ఫౌండేషన్‌చైర్మెన్ అనుముల శ్రీనివాస్ మాట్లాడుతూ పేద ప్రజలు చదువుతున్న ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి పరచడానికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విపంచి ఫౌండేషన్ సభ్యులు కూరెళ్ళ నర్సింహాచారి, లక్ష్మణాచారి, నకిరేకంటి సతీష్, పాఠశాల ఉపాధ్యాయులు సోమిరెడ్డి, భిక్షమయ్య, సువర్ణ, వెంకటయ్య, మాధవి పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సంతాపం



నవ తెలంగాణ- నకిరేకల్

నకిరేకల్ పట్టణానికి చెందిన గంధమల్ల జానయ్య సతీమణి గంధమల్ల మమత అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆమె మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో ఆ పార్టీ పట్టణ కార్యదర్శి వంటపాక వెంకటేశ్వర్లు, నాయకులు సాకుట్ల నరసింహ, ఒంటెపాక కృష్ణ, గింజల లక్ష్మి, ముషం అశోక్, జమదగ్ని ఉన్నారు.

నవతెలంగాణ

4

నల్లగొండ, సూర్యాపేట

యాదాద్రిభువనగిరి

బుధవారం | జనవరి 08, 2025 | www.navatelangana.com

విద్యార్థులకు నాణ్యమైన భోజనమందించాలి : డీవైఎఫ్ఐ



నవ తెలంగాణ- చండూరు

మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోనూ విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని కోరుతూ డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక తహసీల్దార్ రాములుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా సహాయక కార్యదర్శి కట్ట లింగస్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక చోట్ల ఫుడ్ పాయిజన్ కేసులు వస్తున్నప్పటికీ కొన్నిచోట్ల విద్యార్థులు మృతిచెందుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్నారు. నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించే వరకు పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పసుపుల ఏడుకొండలు, పసుపుల నవీన్, ధారంగుల బుజ్జయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

'అంబుజా'తో ఆందోళన

- 'ప్రజాభిప్రాయం'పై ప్రశ్నిస్తున్న జనం
- లగచర్ల మాదిరి మమ్ములను కాపాడాలని అధికారులకు వేడుకోలు
- డ్రైపోర్ట్ ఫ్యాక్టరీనే పెట్టాలని వినతులు





నవతెలంగాణ-రామన్నపేట

ఏ ప్రాంతంలోనైనా పరిశ్రమ ఏర్పాటవుతుందంటే స్థానికంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని, వ్యాపారం అభివృద్ధి చెందుతుందని, జీవన ప్రమాణాలు మెరుగవుతాయని సంతోషపడతారు. కానీ ఒక పరిశ్రమ పేరు చెప్పి ప్రజలను నమ్మించి భూములు కొనుగోలు చేసి.. ఆ తర్వాత అక్కడ కాలుష్యం వెదజల్లే సిమెంట్ పరిశ్రమ పెడతామంటున్నారు. దాంతో ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. యాదాద్రిభువనగిరి జిల్లా రామన్నపేట మండలంలో కాలుష్యకారక సిమెంటు పరిశ్రమ (అదానిఅంబుజా) పెట్టేందుకు ప్రభుత్వం ప్రజాభిప్రాయ సేకరణకు సిద్ధమైంది. దాని వల్ల వెలువడే కాలుష్యం వల్ల జీవన ప్రమాణాలు పడిపోతాయని, భూగర్భజలాలు కలుషితం అవుతాయని, పశుపక్షాదులు మృత్యువాత పడతాయని, పంటలు ధ్వంసమవుతాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పరిశ్రమను రద్దు చేస్తున్నట్టు ప్రకటించాలని ఫ్యాక్టరీ యాజమాన్యాన్ని, ప్రభుత్వ అధికారులను వేడుకుంటున్నారు.

రామన్నపేటలో ముందుగా లాజిస్టిక్ (డ్రైపోర్ట్) పెడతామని నమ్మబలికి మధ్యవర్తుల ద్వారా సాగులో ఉన్న 400 ఎకరాల భూములను కొనుగోలు చేశారు. తీరా ఇప్పుడు అక్కడ అదానీ అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ పెడతామని ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించడంతో ప్రజాగ్రహం పెల్లుబుకుతోంది. రామన్నపేట మండలంలోని 12 గ్రామాలు, చిట్యాల మండలంలోని ఆరు గ్రామాల ప్రజల్లో ఒక్కసారిగా భయాందోళనలు కమ్ముకున్నాయి. అన్ని రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సంస్థలు, పర్యావరణవేత్తలు, ప్రజలు ఏకమై 'పర్యావరణ పరిరక్షణ వేదిక'ను ఏర్పాటు చేసి ఉద్యమాలకు శ్రీకారం చుట్టారు. ప్రజలు ఐక్యతతో తహసీల్దార్, కలెక్టర్‌కు ఇతర ఉన్నతాధికారులకు, ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు అందజేశారు. ధర్నాలు, రాస్తారోకోలు, నిరసన ప్రదర్శనలు, వివిధ రూపాల్లో పోరాటాలు నిరంతరం కొనసాగిస్తూనే ఉన్నారు. గత అక్టోబర్ 23న కాలుష్యం నియంత్రణ మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాభిప్రాయసేకరణ కార్యక్రమానికి వేలాదిమంది తరలివచ్చి ముక్తకంఠంతో 'గో బ్యాక్ అదానీ.. గో బ్యాక్ అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ' అంటూ నినదించారు. ప్రజల ప్రాణాలకు హాని కలిగించే కాలుష్య కారకమైన సిమెంట్ ఫ్యాక్టరీ వద్దంటూ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

ప్రజాభిప్రాయానికి విలువ ఉన్నట్టా?.. లేనట్లా?

గతేడాది అక్టోబర్ 23న నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజలు తెలిపిన అభిప్రాయానికి విలువ ఉందా లేదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రజాభిప్రాయానికి విలువ లేనప్పుడు సేకరణ ఎందుకు చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించి నాలుగు మాసాలవుతున్నా అంబుజా యజమాన్యం కానీ, ప్రభుత్వ అధికారులు కానీ, ప్రభుత్వ పెద్దలు కానీ ఎలాంటి ప్రకటనా చేయకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తమవుతోంది. పరిశ్రమలు నివాస గృహాలకు 10 కిలోమీటర్ల దూరంలో, అటవీ ప్రాంతంలో పెట్టాలన్న నిబంధన ఉన్నప్పటికీ అంబుజా యాజమాన్యం రామన్నపేటకు అర కిలోమీటర్ దూరంలోనే, రైల్వే స్టేషన్‌కు ఆనుకొని సిమెంటు పరిశ్రమ ఏర్పాటు చేయడానికి పూనుకోవడం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆ ప్రాంతం మధ్య నుండే వేల ఎకరాలకు సాగునీరు అందించే ధర్మారెడ్డిపల్లి కాలువ కూడా ప్రవహిస్తుండటంతో నీరు పూర్తిగా కలుషితమయ్యే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

లగచర్ల లాగా మమ్ములను కూడా కాపాడాలి..

లగచర్ల గ్రామంలో ఫార్మా కంపెనీ ఏర్పాటును వెనక్కి తీసుకున్నట్టు.. రామన్నపేట ప్రాంతంలో అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు ప్రతిపాదనను రద్దు చేస్తున్నట్టు ప్రజలు ప్రకటించాలని స్థానికులు కోరుతున్నారు. లేని పక్షంలో ఏర్పాటును అడ్డుకోవడం కోసం సకల జనులతో నిరంతరం పోరాటాలు నిర్వహిస్తామని స్పష్టం చేస్తున్నారు. అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు ప్రతిపదిత ప్రాంతంపై నిరంతరం నిఘా పెట్టిన జనం అక్కడికి ఏ వాహనం వచ్చినా, ఎలాంటి కదలిక జరిగినా వందల సంఖ్యలో జనం తరలివచ్చి అడ్డుకుంటున్నారు. టిప్పర్లు, జేసీబీలు, కారులొచ్చినా అక్కడికి నిమిషాల వ్యవధిలోని జనం తరలొస్తున్నారు. అధికారులకు చేతులెత్తి దండాలు పెడుతూ కాలుష్యకారకమైన సిమెంటు పరిశ్రమ మాకొద్దు అంటూ ఇక్కడి నుంచి వెళ్లిపోవాలని, లాజిస్టిక్ ఫ్యాక్టరీ పెడితే ఏ అభ్యంతరం లేదని చెబుతున్నారు. సిమెంట్ ఫ్యాక్టరీ పెట్టడం లేదని ఫ్యాక్టరీ యాజమాన్యం అధికారికంగా ప్రకటించాలని, ప్రజలకు, పర్యావరణానికి హాని కలిగించని ఏ పరిశ్రమ పెట్టినా అభ్యంతరం లేదని తేల్చి చెప్తున్నారు.

పడిపోయిన భూముల ధరలు

రామన్నపేట రైల్వేస్టేషన్‌కు ఆనుకొని అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ నెలకొల్పుతున్నారన్న సమాచారంతో రామన్నపేట చుట్టుపక్కల గ్రామాల్లోని భూములు, ప్లాట్ల ధరలు ఒక్కసారిగా పడిపోయాయి. రైల్వేస్టేషన్ మార్గంలోని నివాసగృహాలను చాలామంది అమ్మకానికి పెట్టినా కొనుగోలు చేసేందుకు ఎవరూ ముందుకు రావడం లేదు. ఇంటి నిర్మాణాలను మధ్యలోనే నిలిపివేశారు. ఫ్యాక్టరీ ప్రతిపాదిత ప్రాంతం చుట్టూ ఉన్న రైతులు సైతం తమ భూములను అమ్ముకోవడానికి ప్రయత్నిస్తున్నా కొనేవారు లేకపోవడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

సిమెంట్ ఫ్యాక్టరీని రద్దు చేయాల్సిందే..
నకిరికంటి గణేష్, టీడీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర మాజీ కార్యనిర్వహణ కార్యదర్శి



రామన్నపేట మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ సమీపంలో నెలకొల్పబోయే అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీని రద్దు చేయాలి. అభిప్రాయ సేకరణ చేసి మూడు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు కంపెనీ యజమాన్యం, ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడం బాధాకరం. ఎన్నో ఉద్యమాలు, పోరాటాలు చేశాం. నిరాహార దీక్షలు కొనసాగిస్తూనే ఉన్నాం. స్థానిక ఎమ్మెల్యే వీరేశం మరింత చొరవ తీసుకొని సీఎం స్పందించే విధంగా చేయాలి. లగచర్లలో ఫార్మా పరిశ్రమ రద్దు చేసిన విధంగా ఇక్కడ అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీని రద్దు చేయాలి. లేదంటే మా ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం. త్వరలో పాదయాత్ర చేపట్టబోతున్నాం.

సిమెంట్ ఫ్యాక్టరీపై వైఖరి తెలియజేయాలి
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య



అదానీ అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ యజమాన్యం, ప్రభుత్వం తమ వైఖరిని తెలియజేయాలి. ప్రజాభిప్రాయ సేకరణలో అంబుజా సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు చేయొద్దని ప్రజలు ముక్తకంఠంగా వ్యతిరేకించారు. దీనిపై అధికార యంత్రాంగం స్పష్టమైన వైఖరి చెప్పకపోవడంతో ఈ ప్రాంత రైతులు, వృత్తిదారులు, ప్రజలు మానసిక ఆందోళనకు గురవుతున్నారు. పరిశ్రమ యాజమాన్యం గుట్టుచప్పుడు కాకుండా భారీ యంత్రాలను దింపి పనులు చేసే ప్రయత్నం చేస్తోంది. మూడు నెలల నుంచి పరిసర గ్రామాల ప్రజలు తీవ్ర ఆందోళన చేస్తున్నారు. ప్రజాభిప్రాయ సేకరణలో వచ్చిన ప్రజల అభిప్రాయాన్ని పబ్లిక్ డొమైన్‌లో పెట్టాలి.

మా ఉనికి ప్రశ్నార్థకం: జాడ సంతోష్, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి



మా ఉనికిని ప్రశ్నార్థకంగా చేసే అదానీ అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటును నిలిపివేయాలి. ఈ ప్రాంత ప్రజల భయాందోళనను తొలగించాలి. ఆ పరిశ్రమ వల్ల పర్యావరణం కూడా దెబ్బతింటుంది. జీవావరణం నాశనం అవుతుంది.

కాదు, కూడదని ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తే ఊరుకోం: పల్లపు దుర్గయ్య, బీజేపీ మండల అధ్యక్షులు



కాదు, కూడదని అదానీ అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తే చూస్తూ ఊరుకోబోం. రామన్నపేట, చిట్యాల మండలాల ప్రజలు వ్యవసాయం, ఇతర కుల వృత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. ప్రజల ప్రాణాలకు హాని కలిగించే అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తే తమ పార్టీ తరపున ప్రజా ఉద్యమాలను తీవ్రం చేస్తాం.

జాన్‌పహాడ్ దర్గాలో పనుల పరిశీలన



నవతెలంగాణ-పాలకీడు

మండలంలోని జాన్‌పహాడ్ దర్గా అభివృద్ధికై రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సొంత నిధుల నుండి మంజూరు చేసిన పనులు, వేగవంతంగా జరుగుతున్నాయి. ఈ పనులను పంచాయతీ రాజ్ ఈఈ వెంకటయ్య మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితులలోనూ రాజీ పడవద్దని, దర్గా చుట్టూ జరుగుతున్న పలు పనులపై సూచనలు చేశారు. ఇటీవల కలెక్టర్ సమావేశంలో నిర్ణయించిన శాశ్వత అభివృద్ధి పనులైన, షెడ్లు, టాయిలెట్స్, వనం ఏరియాలో ఎక్కడెక్కడ నిర్వహించాలో పరిశీలించి, ఈ పనుల నిమిత్తం సుమారుగా 6 షెడ్లు, నాలుగు టాయిలెట్ బాక్సులు, ఇతర పనులు డ్రైనేజీ ఎస్టిమేట్ తయారు చేసి జిల్లా కలెక్టర్ కి నివేదిక ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎస్ వి సుబ్బారావు, మాజీ ఎంపీపీ భూక్య గోపాల్ నాయక్, జిల్లా నాయకులు మోతిలాల్ నాయక్, ఏ ఈ ప్రదీప్, నాగయ్య, శ్రీకాంత్, శేషు, ప్రేమ్ కుమార్, రాణి ,షరీఫ్ తదితరులు పాల్గొన్నారు. దర్గాలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేరున ప్రత్యేక పూజలు నిర్వహించారు.

చిన్నారిని ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి పట్టణంలోని ఆర్‌విఎస్ కన్వెన్షన్ హాల్లో మంగళవారం మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్, మాజీ ఎంపీపీ కొమ్మినేని స్రవంతి సతీష్ సోదరుడు కొమ్మినేని జయచందర్ కుమారుడు సాకేత్ అర్జున్ మొదటి పుట్టినరోజు వేడుకకు మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరై బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలసి చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్ రెడ్డి, నాయకులు తెడ్డు భాస్కర్, నాని, త్రిశూల్, బత్తుల శ్రీధర్, బర్ల వెంకన్న, తదితర టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతు భరోసా రూ.15వేలు ఇవ్వాలి

నవతెలంగాణ-తుంగతుర్తి

రైతు భరోసా రూ.15 వేలు వెంటనే అందరి రైతులకు ఇవ్వాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు, మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని రామన్నగూడెం తండ గ్రామపంచాయతీ పరిధిలో కాంగ్రెస్ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా కండ్లకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే రెండు టర్ముల రైతుబంధు ఎగగొట్టి రైతుల ఖాతాలో రైతుబంధుగా వేయవలసిన డబ్బులను, రుణమాఫీ పేరుతోటి కొంతమంది రైతులకే రుణమాఫీ చేసిందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార పార్టీకి పరాభవం తప్పదని, బిఆర్ఎస్ పార్టీ విజయం తధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, మాజీ ఎంపీటీసీలు గాజుల యాదగిరి, ఆంగోతు నరేష్, మాజీ సర్పంచ్ కాంతమ్మ రాములు, వీర నాయక్, సేవ్య నాయక్, ధర్మానాయక్, బాలు, రవి పాల్గొన్నారు.

బీమాను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-మునగాల

తపాలా శాఖ జీవిత బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూర్యాపేట జీవిత బీమా అభివృద్ధి అధికారి జింజిరాల సైదులు అన్నారు. మంగళవారం మండలంలోని కొక్కిరేణి గ్రామంలో పోస్టల్ డిపార్ట్మెంట్ పోస్ట్ ఆఫీస్‌లో ఉన్న గ్రామీణ తపాలా జీవిత బీమా మరియు తపాలా జీవిత బీమా పాలసీల గురించి ఆర్పిఎల్ ఐపిఎల్ఐ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ద్వారా అందిస్తున్న గ్రామీణ తపాలా జీవిత బీమా మరియు బీమా పాలసీల గురించి వివరించారు. ఇట్టి గ్రామీణ తపాలా జీవిత బీమా పాలసీలు పూర్తి గవర్నమెంట్ ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు. దురదృష్టవశాత్తు ఎలాంటి మరణం సంభవించినా వారికి పాలసీ విలువలతో పాటు బోనస్ కూడా చెల్లించబడుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మునగాల ఎస్పీఎం దయాకర్, కొక్కిరేణి బ్రాం చ్ పోస్ట్ మాస్టర్ నరహరి, సునీల్ పాల్గొన్నారు.

వరి నాటు వేసిన విద్యార్థులు

నవతెలంగాణ-ఆత్మకూరు(ఎస్)

ఒకేషనల్ అగ్రికల్చర్ కోర్సు ఫీల్డ్ పరిశీలనలో భాగంగా మంగళవారం ఆత్మకూర్(ఎస్) మోడల్ స్కూల్ విద్యార్థులు పొలంలో వరి నాటు వేశారు. మోడల్ స్కూల్‌లో చదువుతున్న ఇంటర్మీడియట్ విద్యార్థులు సాధారణ కోర్సుతో పాటు వొకేషనల్ కోర్సులైన అప్పారెల్ మరియు అగ్రికల్చర్ కోర్సులు విద్యను అభ్యసిస్తున్నారు. దీనిలో భాగంగా ఇంటర్మీడియట్ విద్యార్థులు క్షేత్ర స్థాయిలో పరిశీలించడం మరియు అవగాహన కోసం వొకేషనల్ ట్రైనర్ డానియల్ విద్యార్థులను దగ్గరలో ఉన్న పొలం దగ్గరకు తీసుకెళ్ళి వరి నాటు పైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ వృత్తి విద్యా శిక్షణా పొందిన విద్యార్థులకు భవిష్యత్‌లో ఎంతోగాను ఉపయోగ పడుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భూతం యాకమల్లు రమేష్, లక్ష్మీ విజయనిర్మల, మరో వొకేషనల్ ట్రైనర్ హుసేన్‌బి పాల్గొన్నారు.

తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా నూతన కమిటీ

నవతెలంగాణ -దేవరకొండ

తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా నూతన కమిటీని మంగళవారం స్థానిక బంజారా భవనంలో ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులు కుర్ర కృష్ణ కాంత్ నాయక్, ప్రధాన కార్యదర్శి కేతావత్ పంతులాల్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బాణావత్ సైదులు నాయక్, ఉపాధ్యక్షులు మూడ్ తిరుపతి నాయక్ ఆధ్వర్యంలో ఎన్నిక నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కుర్ర కృష్ణ కాంత్ నాయక్, కేతావత్ పంతులాల్ నాయక్ మాట్లాడుతూ గిరిజన ఉపాధ్యాయుల సమస్యల కోసం నిరంతరము కృషి చేస్తామని, సంఘ నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తూ అందరికి అందుబాటులో ఉంటానని అన్నారు. తమ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు కేతావత్ గోవింద్ నాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధరావత్ మోతిలాల్ నాయక్ మరియు జిల్లా, మండల బాధ్యులకు, సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం నాయకులు హేమా నాయక్, టాక్రు, మల్లేష్, గిరి నాయక్, మోతిలాల్, ప్రశాంత్, మోతిలాల్, చందు, నాగేశ్వర్ రావు, సురేందర్, కోటేశ్, వెంకటేష్, లక్కు నాయక్, హరి నాయక్, హనుమ నాయక్, శంకర్ నాయక్, నాను నాయక్, తులసి రామ్, కపురా నాయక్, కిరణ్, హూన్యా నాయక్, శ్రీను నాయక్, సురేందర్, లాలూ నాయక్, శ్రీను నాయక్, నాగేశ్వర్ రావు, లచ్చిరాం తదితరులు పాల్గొన్నారు.

'అనంతగిరి తహసీల్దార్‌పై చర్యలు తీసుకోవాలి'



నవతెలంగాణ కోదాడరూరల్

వారసత్వంగా ఉన్న భూమిని కుటుంబ సభ్యులకు సమాచారం లేకుండా దొంగచాటున పట్టా చేసిన అనంతగిరి తహసీల్దార్ హిమబిందుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అనంతగిరి మండలానికి చెందిన నెలకుర్తి ఉషారాణి కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. వివరాల్లోకెళితే.. మండల పరిధిలోని గొండ్రియాల గ్రామానికి చెందిన నెల్లూరి వీరయ్యకు కొడుకు, కూతురు ఉన్నారు. వీరయ్య 4ఏండ్ల క్రితం చనిపోగా తనపై ఉన్న 12 ఎకరాల భూమిని ఆరు ఎకరాలు కూతురికి వచ్చేటట్లు వీలునామా రాశారు. అట్టి భూమిని అన్న తనకు తెలియకుండా పట్టా చేసేందుకు రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నాడనే విషయం తెలుసుకొని డిసెంబర్ 31న తన తండ్రి ఆస్తిలో తనకూ వాటా ఉంటుందని తన ప్రమేయం లేకుండా తన తండ్రి ఆస్తిని ఎవరికీ పట్టా చేయవద్దని అనంతగిరి తహసీల్దార్‌కు ఫిర్యాదు అందజేశారు. కాగా జనవరి 02న సదురు తహసీల్దార్ హిమబిందు ఫ్యామిలీ మెంబర్స్ సర్టిఫికెట్లు నెలకుర్తి ఉషారాణిని సభ్యులుగా చేర్చి తనకు ఎలాంటి సమాచారం లేకుండా నెల్లూరు వీరయ్య కొడుకు కొడుకుకు పట్టా చేసిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. వారసురాలికి సమాచారం లేకుండా చేసిన పట్టాను రద్దుచేసి తండ్రి ఆస్తిని తనకు దక్కకుండా చేసిన తహసిల్దార్ హిమబిందుపై చట్టపరమైన చర్యలు తీసుకొని తన తండ్రి ఆస్తిని తనకు అప్పగించాలని ఆర్డీవోను కోరారు.

రైస్ మిల్లుల కాలుష్యం నుండి కాపాడాలి

రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్



నవ తెలంగాణ-కోదాడ టౌన్

రైస్ మిల్లుల నుంచి వెలువడే కాలుష్యం నుండి తమను కాపాడాలని కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని తమ్మర, లక్ష్మీపురం కాలనీ ప్రజలు మంగళవారం సూర్యాపేట జిల్లా కలెక్టర్, నల్గొండ పొల్యూషన్ బోర్డు అధికారులను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్ మాట్లాడుతూ కోదాడ, ఖమ్మం జాతీయ రహదారిని అనుకోని వున్నా శ్రీ లక్ష్మీ శ్రీనివాస, రాధాకృష్ణ, రాజ్యలక్ష్మి, శ్రీ లక్ష్మీ శ్రీనివాస ఇండస్ట్రీ, పార్ బాయిల్డ్ రైస్ మిల్లుల నుంచి మురుగునీరు, బూడిద వ్యర్థ పదార్థాలతో తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని శ్వాస కోస సమస్యలు తలెత్తుతున్నాయని అదేవిధంగా రోడ్డుపై వెళ్లే వాహనదారులు బూడిద కళ్ళలో పడి అనేక ప్రమాదాలు చోటుచేసుకున్నాయని తెలిపారు. తాము మిల్లుల యజమానులను కలిసి ఎన్ని సార్లు విన్నవించిన సమస్యను పరిష్కరించడం లేదన్నారు. కావున అధికారులు కలుగజేసుకొని వెంటనే స్పందించి మిల్లులను మూసి వేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో వారి వెంట బొల్లు ప్రసాద్, సిరిపురపు హేమ, సట్టు వీరస్వామి, వెలిదే పద్మ సాంబశివరావు పాల్గొన్నారు.

రైతు భరోసా ఎకరానికి రూ .15 వేలివ్వాలి



నవ తెలంగాణ- నకిరేకల్

కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులకు ఎకరానికి రూ 15 వేలు రైతుభరోసా ఇవ్వాలని సిపిఐ ఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఒంటపాక వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని 1, 4 వ శాఖల సమావేశంలో ఆయన మాట్లాడారు. వానాకాలం పంట సీజన్ లో రైతులకు ఇవ్వాల్సిన రైతు బంధు ప్రభుత్వం ఇవ్వలేదన్నారు. వానాకాలం పంట సీజన్ రైతు భరోసా ఇవ్వలేమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించడం రైతులను మోసం చేయడమే అన్నారు. ప్రభుత్వం రైతుల కన్యాయం చేస్తే ఊరుకునేది లేదన్నారు. రైతు రుణమాఫీ చేసే వరకు వారి పక్షాన నిలబడతామన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగో శాఖ కార్యదర్శి వంటేపాక కృష్ణ , 1వ,శాఖ కార్యదర్శి సాకుంట్ల నరసింహ, నాయకులు గింజల లక్ష్మీ, వంటపాక నాగార్జున, మూశం అశోక్ , వంటేపాక జమదగ్ని , ప్రవీణ పరమేశు , కే , మల్లయ్య పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుల్లో రాణించి తల్లిదండ్రుల కలలు నెరవవేర్చాలి

నవతెలంగాణ -పెద్దవూర

విద్యార్థులు చదువుల్లో రాణించి తల్లి దండ్రుల కలలు నెరవేర్చాలని వెల్మగూడెం జెడ్పిహెచ్ ఎస్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చీదేళ్ళ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం పాఠశాల లో గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు దాచిరెడ్డి మాధవరెడ్డీ జ్ఞాపకార్థం లక్ష్మారెడ్డీ బ్రదర్స్ పదవ తరగతి విద్యార్థులకు సొంత ఖర్చులతో వితరణ చేసిన స్టడీ చైర్లను పంపిణీ చేసి మాట్లాడారు. దాతల సహాయం మరువలేనిదని ముందుకు వచ్చి రూ.16 వేలు సొంత ఖర్చులతో విద్యార్థులకు స్టడీ చైర్లు అందిచడం అభినందనీయమన్నారు. దాత లక్ష్మారెడ్డీ మాట్లాడుతూనేటి యువత ముఖ్యంగా చెడు వ్యసనాలకు లోను కాకుండా తల్లిదండ్రులు వారిపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయొద్దని సూచించారు. అనంతరం లక్ష్మారెడ్డిని పాఠశాల ఉపాధ్యాయులు ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లో ఇన్‌చార్జి వసంతకుమార్, గవ్వ హిమవంత్ రెడ్డి, రామకృష్ణా రెడ్డి, రామాంజి రెడ్డి, సమతా, శకుంతల, వెంకటయ్య, లేనిని బాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతుభరోసా ఎకరాకు 15వేలు ఇవ్వాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి



నవతెలంగాణ-చౌటుప్పల్

రైతుభరోసాను వానాకాలం పంటతో కలిపి ఎకరాకు రూ.15వేలు రైతుల ఖాతాల్లో జమచేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి డిమాండ్‌చేశారు. మంగళవారం మున్సిపల్ కేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో ఆ పార్టీ మండల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఎకరాకు 15వేలు ఇస్తామని హామీ ఇచ్చి నేడు రాష్ట్ర క్యాబినెట్‌లో 12వేల రూపాయలు ఇస్తామని నిర్ణయించడం అన్యాయమన్నారు. అప్పుల బారిన పడడమే రైతుల ఆత్మహత్యలకు కారణమని స్వామినాథన్ కమిషన్ గుర్తించి రిపోర్టును ప్రభుత్వాల ముందుంచిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నా వర్షాకాల సీజన్ రైతు భరోసా ఎకరాకు రూ.7500 ఇవ్వకపోవడంతో రైతాంగంలో పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలుచేయాలని డిమాండ్‌చేశారు. ఇందిరమ్మ ఇండ్లను గ్రామసభల ద్వారా అర్హులను ఎంపికచేయాలన్నారు. ఈ సమావేశంలో ఆ పార్టీ మండలకార్యదర్శి గంగదేవి సైదులు, జిల్లా కమిటీ సభ్యులు రాగీరు కృష్ణయ్య, మండలకమిటీ సభ్యులు తడక మోహన్, బొజ్జ బాలయ్య, చింతల సుదర్శన్, కొండె శ్రీశైలం, ఆదిమూలం నందీశ్వర్, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణ, మండల అధ్యక్షులు బోదాసు నరేశ్, నాయకులు కొంతం శ్రీనివాస్‌రెడ్డి, సంజీవ లక్ష్మయ్య, కస్తూరి లింగస్వామి, జంగయ్య, దేవేందర్, ముత్యాలు, వసంత, ముత్యంరెడ్డి పాల్గొన్నారు.

బోరు ఫ్లషింగ్ డిపెనింగ్‌తో తీరనున్న ప్రజల తాగునీటి కష్టాలు



నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

బోరు ఫ్లషింగ్‌తో ప్రజల త్రాగునీటి కష్టాలు తీరుతాయని కాంగ్రెస్ నాయకులు, ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. మంగళవారం యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట, వారు మాట్లాడారు. గ్రామంలో నీటి కొరత ఉందని కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించారని తెలిపారు. సమ్మర్‌యాక్షన్‌ప్లాన్ (ఎస్‌ఏపీ) నిధులతో బోరు ఫ్లషింగ్, డిపెనింగ్ చేశారు. ఇక్కడున్న బోరుతో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు, స్కూళ్లకు వాటర్ సరఫరా జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ప్రజ్ఞ, పంచాయతీ కార్యదర్శి నరేష్, కాంగ్రెస్ యాదగిరిగుట్ట మండల వర్కింగ్ ప్రెసిడెంట్, పీఏసీఎస్ డైరెక్టర్ యేమాల ఏలేందర్‌రెడ్డి, మాజీ వార్డు సభ్యులు కళ్లెం విజయ జహంగీర్‌గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు పాండవుల సత్య ప్రకాష్, ఎండి యాకూబ్, గూడూరు రాములు తదితరులు పాల్గొన్నారు.

ఎటూ తేలని సమీకృత మార్కెట్ యార్డ్ పనులు

- బీఆర్ఎస్ హయాంలో ప్రారంభం.. ఆసక్తి చూపని కాంగ్రెస్ ప్రభుత్వం



నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్‌నగర్ సమీకృత మార్కెట్ యార్డ్ నిర్మాణం మధ్యలోనే ఆగిపోయింది. స్థానిక ఎస్ఎస్‌పి క్యాంప్ స్థలంలో సమీకృత మార్కెట్ యార్డ్ నిర్మించాలని గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆలోచించి పనులు ప్రారంభించింది. ఈ మార్కెట్ పనులు పూర్తయితే పట్టణంలోనే చికెన్ మటన్ సెంటర్‌ను చాపల మార్కెట్ మరియు కూరగాయల మార్కెట్ ఇతర కాయగూరల మార్కెట్ ఏర్పాటు చేయాలని గత ప్రభుత్వం ఆలోచించి సమీకృత మార్కెటుకు రూ.7.20 కోట్ల నిధులు మంజూరు చేసింది. అందులో దాదాపు రెండు కోట్లకుపైగా ఖర్చు చేసి సమీకృత మార్కెట్ పనులు చేశారు. అనంతరం బీఆర్ఎస్ ప్రభుత్వం మారి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం సమీకృత మార్కెట్లపై ఆసక్తి చూపటం లేదు. సమీకృత మార్కెట్ వ్యవస్థ ఎక్కడ ఉన్న సక్రమంగా నడవడం లేదని అభిప్రాయ పడింది. దీనికి తోడు ప్రభుత్వం మార్కెట్ పూర్తిగా అవటానికి కావలసిన నిధులను కేటాయించకపోవడంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీ గల పరిధిలోని సమీకృత పనులు ఆగిపోయాయి. దీంతో పట్టణ ప్రజల చిరకాల వాంఛ నెరవేరకుండా పోయింది. ఎస్ఎస్పి క్యాంపు ఆవరణలో సమీకృత మార్కెట్ దుకాణాల సముదాయం నిర్మించినట్లయితే ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుంది. వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా లేకుండా ఉంటుందని ట్రాఫిక్ అంతరాయం ఉండదని వాహనాలు నిలుపుకోవడానికి తగిన స్థలం ఉంటుందని ఈ మార్కెట్ నిర్మాణం జరిగినట్లయితే అన్ని విధాల బాగుంటుందని ఆలోచించారు. అయితే ప్రభుత్వం తన ఆలోచన విధానం మార్చుకోవటంతో ఇప్పటికే సమీకృత మార్కెట్ నిర్మాణానికి ఖర్చు చేసిన రెండు కోట్ల రూపాయలు ఎటూ కాకుండా పోయాయి. ఈ స్థలంలో మినీ స్టేడియం నిర్మాణం చేయాలనే ఒక ఆలోచనతో కూడా ఈ నిర్మాణ పనులను ఆపివేసినట్లు తెలిసింది. మినీ స్టేడియం నిర్మాణానికి మరొక ప్రాంతంలో మునిసిపాలిటీ వారు స్థలం కేటాయించాలని ఈ ప్రాంతంలో ఆగిపోయిన సమీకృత మార్కెట్ నిర్మాణం పూర్తి చేసి కూరగాయల వ్యాపారస్తులకు మరియు ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని పట్టణ ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఇక్కడే స్టేడియం నిర్మాణం చేయాలనుకుంటే ఈ ప్రాంతంలో అనధికారికంగా ఎస్ఎస్పి క్వార్టర్స్ ఆక్రమించుకున్న వారిని ఖాళీ చేయించి స్టేడియం కూడా నిర్మాణం చేసుకునే అవకాశం ఉంది. ఈ దిశగా అధికారులు ప్రభుత్వం ఆలోచించి ప్రజలకు సౌకర్యవంతంగా ఉండే విధంగా నిర్ణయం తీసుకోవాలి ప్రజాధనం దుర్వినియోగం కాకుండా చూడాలి.

5
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
బుధవారం | జనవరి 08, 2025 | www.navatelangana.com

నర్సరీ నిర్వహణను సక్రమంగా చేపట్టాలి

నవతెలంగాణ-నకిరేకల్

నర్సరీ నిర్వహణ సక్రమంగా నిర్వర్తించాలని, లేనిపక్షంలో చర్యలు తీసుకుంటామని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి వై. శేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం నకిరేకల్ మండలం చందుపట్ల, మర్రూర్, మంగళపల్లి గ్రామాలలోని నర్సరీలను ఆకస్మిక తనిఖీ చేశారు. మంగళపల్లి, చందుపట్ల నర్సరీలలో పనులు పూర్తి అవుతున్నందున నర్సరీ నిర్వహణ, గింజలు బ్యాగులలో పెట్టే విధానంపై, ప్రైమరీ బెడ్లలో నారు పెంచే విధానంపై సిబ్బందికి సూచనలు చేశారు. ఆయన వెంట క్లస్టర్ ఏపిడి నర్సింహారావు, ఏపిఓ రమణయ్య, క్లస్టర్ టెక్నికల్ అసిస్టెంట్ రమణ, టెక్నికల్ అసిస్టెంట్లు రాధా కిషన్, సూరయ్య, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు.



డీఎంహెచ్ఓకు సన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

డీఎంహెచ్ఓ మనోహర్‌ను ఐఎన్‌టీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆలేటి అనిల్ మంగళవారం మర్యాద పూర్వకంగా కలుసుకొని శాలువాతో ఘనంగా సన్మానించారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఐఎన్‌టీయూసీ క్యాలెండర్‌ను బహూ కరించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీ యూసీ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయీస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇప్ప ప్రభాకర్ పాల్గొన్నారు.



ఘనంగా ఆరుట్లదంపతుల స్మారక క్రీడోత్సవాలు

నవతెలంగాణ-ఆలేరు

డా.ఆరుట్ల కమలాదేవి-రామచంద్రారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలకేంద్రంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో ఆరుట్ల కమలాదేవి రామచంద్రారెడ్డి జ్ఞాపకార్థం ఆరుట్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆలేరు నియోజకవర్గ స్థాయిలో మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న ఆరుట్ల దంపతుల స్మారక క్రీడోత్సవాలు మంగళవారానికి రెండవ రోజుకు చేరుకున్నాయి మొదటి రోజు ఉదయం 10:30 గంటలకు ప్రారంభ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి దాసరి మంజుల అధ్యక్షత వహించగా,ముఖ్య అతిథిగా సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హాజరయ్యారు. మరో విశిష్ట అతిథిగా రమేశ్ మస్తిపురం ఐపీఎస్) ఆత్మీయ అతిథిగా కె.సత్యనారాయణ పాల్గొన్నారు. ఫౌండేషన్ సభ్యులు ఆరుట్ల సుశీల, ప్రశాంత్, శ్రీకాంత్, మమతా ఈ కార్యక్రమ నిర్వహణలో ముఖ్యపాత్ర పోషిస్తున్నారు.క్రీడలలో విద్యార్థుల ఉత్సాహభరిత పాల్గొనడం ఈ క్రీడోత్సవాల్లో బాలురకు కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్, క్యారమ్స్ (డబుల్స్), అథ్లెటిక్స్ (100 మీ., లాంగ్ జంప్, షాట్పుట్) వంటి క్రీడలు నిర్వహించబడుతుండగా, బాలికల కోసం ప్రత్యేక అథ్లెటిక్స్ విభాగాలను ఏర్పాటు చేశారు.మొదటి రోజున 800 మందికి పైగా విద్యార్థులు పాల్గొనగా, రెండవ రోజున 700 మంది విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు.మూడవ రోజున మధ్యాహ్నం 3:00 గంటలకు ముగింపు కార్యక్రమం నిర్వహించబడుతుంది. విద్యార్థుల ఉత్సాహం, క్రీడలలో చూపుతున్న ప్రతిభ, పాల్గొనేవారి సంఖ్య ఈ కార్యక్రమానికి విశేష ఆదరణను కలిగిస్తున్నాయి.



ఆరుట్ల ఫౌండేషన్ సేవలు,కార్యక్రమాలు

1998లో క్రీడల నిర్వహణతో ప్రారంభమైన ఆరుట్ల ఫౌండేషన్, 2002లో అధికారికంగా నమోదైంది. క్రీడల నిర్వహణతో పాటు పేద, మధ్యతరగతి ప్రజల అభివృద్ధి కోసం ఫౌండేషన్ పలు సామాజిక, ఆర్థిక కార్యక్రమాలను చేపడుతోంది. ఇందులో టైలరింగ్, ఎంబ్రాయిడరీ, పెయింటింగ్, టెక్స్‌టైల్స్ డయింగ్, పేపర్ బ్యాక్ గిఫ్ట్ కవర్స్ తయారీ, అగరబత్తి తయారీ వంటి వాటికి శిక్షణ అందిస్తున్నారు. అలాగే యువత కోసం కంప్యూటర్ శిక్షణ, ఫిజికల్ ఫిట్‌నెస్ తరగతులు, ఇంగ్లీష్ మాట్లాడే కోర్సులు కూడా అందిస్తున్నారు. రైతులకు సాగు అవగాహన శిబిరాలు, వృద్ధులకు చేతికర్రల పంపిణీ, విద్యార్థులకు ఎన్‌ఎమ్‌ఎస్ స్కాలర్‌షిప్ వంటి సేవలు కొనసాగిస్తున్నారు.

ఫౌండేషన్ లక్ష్యం భవిష్యత్ దృక్పథం

ఆలేరు నియోజకవర్గంలో అభివృద్ధి, సాయం, సమృద్ధి లక్ష్యంగా ఆరుట్ల ఫౌండేషన్ నిరంతరం పనిచేస్తోంది. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు అవసరమైన సేవలను అందించి, వారి జీవితాలలో మార్పు తీసుకురావడమే ఫౌండేషన్ ప్రధాన లక్ష్యం. విద్య, ఉపాధి, ఆరోగ్యం, క్రీడలు వంటి అంశాల్లో సేవలను విస్తరిస్తూ, యువతకు మెరుగైన భవిష్యత్తును సృష్టించడంలో ఫౌండేషన్ కీలక పాత్ర పోషిస్తోంది.

సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

- బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మెన్ రాచాల యుగంధర్ గౌడ్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

20 ఏండ్లుగా పాఠశాలవిద్య అభివృద్ధి కోసం పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను వెంటనే క్రమబద్ధీకరించాలని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మెన్ రాచాల యుగంధర్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ ఎదుట సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల శిబిరానికి హాజరై వారికి మద్దతు తెలిపి మాట్లాడారు. ఏండ్ల తరబడి చాలీ చాలని వేతనంతో జీవితాలు నెట్టుకొస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు. తమ విధులనే కాకుండా ప్రభుత్వం అప్పగిస్తున్న ప్రతి పనినీ సమర్థంగా నిర్వహిస్తున్నారని, ప్రభుత్వ ఉద్యోగుల మాదరిగానే విధులు నిర్వహిస్తున్నా కూడా వారికి పనికి తగిన వేతనం అందడం లేదన్నారు. ప్రభుత్వం పాఠశాల విద్య అభివృద్ధికి అదిక ప్రాధాన్యం ఇస్తుందని, కానీ గత 29 రోజులుగా సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోవడం బాధాకరమని, ఇప్పటికైనా సిఎం స్పందించి వెంటనే వారితో చర్చలు జరిపి వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సొసైటీ ఫర్ సోషల్ ఆడిట్ చైర్మన్ గాలిగల్ల సాయిబాబా, సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి రమణ, కోశాధికారి లక్ష్మీనారాయణ, తేజశ్రీ, స్నేహలత, రాంబాబు, సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.



'ఇస్లామిక్ ఎగ్జిబిషన్‌ను సద్వినియోగం చేసుకోవాలి'

నవతెలంగాణ-సూర్యాపేట

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రెండోసారి సూర్యాపేటలో మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న ఇస్లామిక్ ఎగ్జిబిషన్‌ను సద్వినియోగం చేసుకోవాలని జేరే సదారత్ ముఫ్తీ అస్రార్ నోమాని తెలిపారు. మంగళవారం స్థానిక ఖమ్మం క్రాస్రోడ్డులోని మజిదే మగ ఫిరాలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాటాడారు. ఈ నెల 6, 7, 8 తేదీల్లో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. చివరి రోజు బుధవారం ఎగ్జిబిషన్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గ్రామాలభివృద్దే ప్రభుత్వ ధ్యేయం

నవతెలంగాణ-గరిడేపల్లి

గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని కాంగ్రెస్ మండల అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి, మాజీ ఎంపీపీ పైడిమర్రి రంగనాథ్ తెలిపారు. మండల పరిధిలోని పాత అప్పన్నపేట గ్రామంలో ఐదు లక్షల రూపాయలతో నిర్మించనున్న సీసీరోడ్డు పనులను మంగళవారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలకు కనీస వసతుల కల్పన కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెడవల్లి చంద్రారెడ్డి పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన

నవతెలంగాణ-కోదాడరూరల్

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా మండల పరిధిలోని నల్లబండగూడెం వద్ద గల అంతర్రాష్ట్ర రవాణా శాఖ చెక్పోస్ట్ వద్ద వాహనదారులకు డ్రైవర్లకు వినూత్న పద్ధతిలో నియమాలను పాటించాలంటూ అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి సురేష్ రెడ్డి పాల్గొని కారు డ్రైవర్లు తప్పనిసరిగా సీటు బెల్టును ధరించాలని కోరుతూ, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని కోరుతూ వారికి పువ్వులను అందజేశారు. అదేవిధంగా వాహనాలను వినియోగించే క్రమంలో సంబంధిత ధ్రువపత్రాలను వాహన యజమానులు లేదా డ్రైవర్లు తమ వెంటనే అందుబాటులో ఉంచుకోవాలన్నారు ఇన్సూరెన్సును పొల్యూషన్ ధ్రువ పత్రాలను ఎప్పటికప్పుడు రెన్యూవల్ చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ షేక్. రాజ మహమ్మద్, కే.శ్రీనివాస్ అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ సాయి ప్రసాద్, మరియు కానిస్టేబుల్స్ చిన్ని బాబు, దేవేందర్, జానకిరామ్, ఇతర సిబ్బంది నాగరాజు, రాజకుమార్, సైబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో రామాపురం గ్రామానికి చెందిన వేముల బాలు అనారోగ్య పరిస్థితుల కారణంగా సీఎం రిలీఫ్ ఫండ్ పెట్టుకోవడంతో సీఎం రిలీఫ్ ఫండ్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శాంక్షన్ చేయడం జరిగింది. మంత్రి ఉత్తమ్ ఆదేశాల మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పట్టణ కాంగ్రెస్ పార్టీఅధ్యక్షుడు నూకల సందీప్ రెడ్డి ఆధ్వర్యంలో లబ్ధిదారుకు మంగళవారం నాడు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ప్రకాష్ కౌన్సిలర్ నాగయ్య కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి పాల్వాయి కృష్ణమూర్తి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంజమూరి పున్నయ్య, మెండే జాను, పులి కృష్ణ, గుంటూరుశ్రీనివాస్, రావిరాల సురేష్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్

నవతెలంగాణ-చిలుకూరు

అనేక వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన నాటి నుండి కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు అక్కినపల్లి జానకి రామాచారి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ హామీల అమలులో పూర్తిగా విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి అంబాల రాంబాబు, చిలుకూరు సహకార సంఘం చైర్మన్ అలస కానీ జనార్ధన్, పార్టీ జిల్లా మండల నాయకులు కస్తూరి నరసయ్య, దొడ్డ సురేష్ బాబు, బట్టు శివాజీ, షేక్ జానీ మియా, కొడారు బాబు, కుర్ర అచ్చయ్య, తాళ్లూరి శ్రీను, కొండ అన్నపూర్ణ, షేక్ పాషా, మంకెన శ్రీను, ఉపేందర్, కొండా ఉదయ్ పాల్గొన్నారు.



సాగర్ అమృత్‌సింగ్‌ను అభినందించిన కలెక్టర్



నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

న్యూఢిల్లీ నోయిడాలో ఈ నెల 2 న నిర్వహించిన వరల్డ్ పవర్ లిఫ్టింగ్ కాంగ్రెస్ ఇండియా పోటీలలో ఓపెన్ కేటగిరీ 245 కిలోల విభాగంలో నల్గొండ జిల్లా కేంద్రం లోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏ ఎం సి బ్యాంక్ మేనేజర్ సాగర్ అమృత్ సింగ్ మొదటి బహుమతి పొందడం పట్ల జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సాగర్ అమృత్ సింగ్ ను అభినందించారు. మంగళ వారం సాగర్ అమృత్ సింగ్ జిల్లా కలెక్టర్ ను జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో కలిసిన సందర్భంలోవరల్డ్ పవర్ లిఫ్టింగ్ కాంగ్రెస్ ఇండియా పోటీలలో జాతీయ స్థాయిలో సాగర్ అమృత్ సింగ్ సాధించిన ఫస్ట్ ప్రైజ్ ను ఆమె బహూకరించారు. ఎస్ బి ఐ లో బ్యాంక్ మేనేజర్ గా పని చేస్తూనే పవర్ లిఫ్టింగ్ లో రాష్ట్ర ,జాతీయ స్థాయిలో మెడల్స్ సాధించడం అభినందనీయమన్నారు.కాగా సాగర్ అమృత్ సింగ్ పవర్ లిఫ్టరే కాకుండా పేరిణి,భరత నాట్యం కళాకారుడు కూడా కావడం విశేషం.అంతేకాక సాగర్ అమృత్ కు 60 శాతం వినికిడి లోపం ఉంది.అయినప్పటికీ పవర్ లిఫ్టింగ్ లో అలాగే పేరిణి,భరతనాట్యం లో రాణించడం అభినందనీయమే.



ఉపాధ్యాయులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

- డీఈఓ భిక్షపతి

నవతెలంగాణ-దామరచర్ల

అభ్యసన అభివృద్ధి కార్యక్రమ అమలులో ఉపాధ్యాయులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి హెచ్చరించారు.దామరచర్లలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, వీర్లపాలెం ప్రాథమిక పాఠశాలలను మంగళవారం ఆకస్మికముగా తనిఖీ చేసి రిజిస్టర్లు, రికార్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు. కేజీబీవీ బాలికలు గత నెల రోజులుగా అభ్యసన వాతావరణానికి దూరంగా ఉన్నారని అభ్యసన అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయినులు పాఠ్యప్రణాళిక, వార్షిక ప్రణాళిక, బోధనోపకరణముల ఆధారంగా తరగతి గదిలో అభ్యసన ప్రక్రియలు రూపొందించి పాఠ్యాంశంపై సంపూర్ణ అవగాహన కల్పించాలని తెలిపారు. ఇప్పటికే సిలబస్ పూర్తి అయినందున పునరాభ్యాసనం చేయించి విషయాల వారీగా విద్యార్థుల సందేహాలను నివృత్తి చేసి వార్షిక పరీక్షలకు సంసిద్ధులను చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన కొత్త మెనూ ప్రకారం భోజనాలు పెట్టించాలని ఆహార పదార్థాలు తాజాగా వేడివేడిగా ఉండే విధంగా చూడాలని ఆదేశించారు. ఉన్నత పాఠశాల వీర్లపాలెం ఉపాధ్యాయుల పాఠ్యప్రణాళిక డైరీలను పరిశీలించి రాయని వారిని మందలించారు. ఒకే ప్రాంగణంలో ఉన్న రెండు ప్రాథమిక పాఠశాలను కలిపి నడపాలని మండల విద్యాధికారిని ఆదేశించారు. ఆయన వెంట మండల విద్యాధికారి ఎం బాలాజీ నాయక్, ప్రత్యేక అధికారిని అరుణ, ప్రధానోపాధ్యాయులు పుష్పలత ఏ శంకర్, పంతులు తదితరులు ఉన్నారు.

బీఆర్.అంబేద్కర్ ఆశయ సాధనకు పాటుపడదాం

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ పాటుపడాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పేర్కొన్నారు.ముంబయి పర్యటనలో భాగంగా రెండవరోజు ముంబాయి దాదర్‌లో గల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సమాధి అయిన చైత్యభూమిని ఆయన సందర్శించారు.అంబేద్కర్ సమాధి వద్ద పుష్పగుచ్చాలు ఉంచి కొవ్వొత్తులను వెలగించి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ అంబేద్కర్ మార్గంలో నడుస్తూ ప్రజల కష్టసుఖాలలో పాలుపంచుకుంటూ ముందుకుసాగుతున్నట్టు తెలిపారు. అంబేద్కర్ చైత్యభూమిని మహామహులు సందర్శించడం జరిగిందని, తాను చైత్యభూమిని సందర్శించడం సంతోషకరంగా ఉందని, నా జన్మ ధన్యమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా గొర్రె కాపరుల సహకార సంఘం మాజీ ఉపాధ్యక్షులు మంగ సత్యనారాయణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కర్రె జహంగీర్,కురుమ సంఘం ప్రతినిధులు, గౌరవఅధ్యక్షులు జట్ట కృష్ణ, పుప్పాల సత్తయ్య, కుండే చంద్రయ్య,జూకంటి రామ్ చందర్,ముంబై కురుమ సంఘం అధ్యక్షులు గవ్వల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కేమిడి అనిల్, కోశాధికారి బంటు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఐల రామచందర్, కురుమ సంఘం సభ్యులు మోటే సిద్ధులు, పుప్పాల చిన్న సత్తయ్య, గాజర్ మల్లేష్, బోరెల్లి సిద్ధులు, మలుగా వెంకటేష్, కంచర గణేష్, బడికే మహేష్ పాల్గొన్నారు.



31న డాన్‌బోస్కో పండుగ

నవతెలంగాణ-చండూరు

మండలకేంద్రంలోని డాన్ బోస్కో జూనియర్ కళాశాలలో ఈ నెల 31న డాన్‌బోస్కో పండగ సందర్భంగా బోస్కో మాసం కార్యక్రమాలను మంగళవారం కరస్పాండెంట్ ఫాదర్ రాజేష్ పావురాన్ని ఎగురవేసి , క్రీడా జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫాదర్ రాజేష్ మాట్లాడుతూ రెండు శతాబ్దాలక్రితం డాన్ బోస్కో జననంతో ఏర్పాటయిన డాన్ బోస్కో సంస్థలు యువతకు విద్యను ఉపాధిని మార్గదర్శకంను చూపిస్తూ వారికి మెరుగైన జీవితాలను ప్రసాదిస్తుందని కొనియాడారు. కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ బాలశౌరి రెడ్డి మాట్లాడుతూ డాన్ బోస్కో వర్ధంతి సందర్భంగా ఈ బోస్కో మాసంలో విద్యార్థులకు ఆటలు, పాటలు, కళలు , సాహిత్యం వంటి వివిధ రంగాలలో పోటీలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. డాన్ బోస్కో దిశా సంస్థ కో ఆర్డినేటర్ ఫాదర్ జస్టిన్, కెరియర్ అండ్ గైడెన్స్ పై విద్యార్థులకు అవగాహన కల్పించి ఇంటర్ విద్య తరువాత ఉన్న అవకాశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు పాల్గొన్నారు.



అనారోగ్యంతో చందుపట్ల మాజీ చైర్మెన్,వైస్‌చైర్మెన్ మృతి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని గౌస్‌నగర్ గ్రామానికి చెందిన ఎలిమినేటి మల్లారెడ్డి అనారోగ్యంతో సోమవారం సాయంత్రం హైదరాబాద్‌లోని చంపాపేట గ్లోబల్ ఆస్పత్రిలో మృతి చెందారు.కాగా ఈయన ప్రస్తుతం చందుపట్ల బ్యాంకు చైర్మెన్‌గా, వైస్‌చైర్మెన్‌గా కొద్ది రోజులు సేవలందించారు. అతని కుమారుడు అమెరికాలో ఉండడం వలన అంత్యక్రియలు ఈనెల 9 వ (తొమ్మిదవ) తేదీన గౌస్‌నగర్ గ్రామంలోని వ్యవసాయ క్షేత్రంలో జరగనున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు. ఒక సామాన్య వ్యవసాయ రైతుకుటుంబంలో జన్మించిన మల్లారెడ్డి ఉద్యోగరీత్యా వివిధ పదవులు అనుభవించి, అనం తరం రాజకీయ పరంగా చందుపట్ల బ్యాంక్ వైస్‌చైర్మెన్‌గా సేవలం దించారు. ఆయన మృతి పట్ల పలువురు గ్రామస్తులు సంతా పం వ్యక్తం చేశారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల మాస్ రమేష్ గౌడ్, మాజీ సర్పంచ్ ఈర్లకృష్ణ, మాజీ ఉపసర్పంచ్ పాక వెంకటేష్ యాదవ్, సాయిరెడ్డి పోశిరెడ్డి,శ్రీ గోపాలకృష్ణ గొర్రెల మేకల పెంపకందారుల సంఘం అధ్యక్షుడు పాక జహంగీర్ యాదవ్,సామాజిక సేవా నాయకులు పాశం రాంరెడ్డి, మాజీ ఎంపీటీసీ రాశాల మల్లేష్ యాదవ్ ఉన్నారు.



ప్రజలకు ఆరోగ్యమే దేవుడిచ్చిన వరం

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

ప్రజలకు ఆరోగ్యమే దేవుడిచ్చిన వరం, అందరూ ఆరోగ్యంగా ఉండాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ లక్ష్మీనర్సింహామూర్తి, స్ఫూర్తి ట్రెజరర్ బత్తిని రాజుగౌడ్ అన్నారు. మంగళ వారం యాదగిరిగుట్ట మండలం దాతర్‌పల్లి, బత్తిని రాజుగౌడ్, తీగల రాముగౌడ్, జీడి సంపత్‌గౌడ్ ఆధ్వర్యంలో లయన్స్ ఇంటర్నేషనల్ వారు ఫ్రీ మెగా హెల్త్‌క్యాంపు నిర్వహించారు. ఈ హెల్త్ క్యాంప్ లో 365 మంది హెల్త్ చెకప్ చేయించుకున్నారు.వారిలో ఐ చెక్‌అప్ 165 మంది, జనరల్ చెకప్ 225 మంది, డెంటల్ చెక్‌అప్ 85 మంది, పెయిన్ రిలీఫ్ 105 మంది, ఆర్‌బీఎస్ చెకప్ 95 మంది ప్రజలు చెకప్‌లు చేయించుకున్నారు. బత్తిని రాజుగౌడ్ మాట్లాడుతూ ప్రజల నుంచి స్పందన వచ్చిందన్నారు. డాక్టర్లు వచ్చిన ప్రజలకు హెల్త్ చెకప్ చేసి, మందులు ఇచ్చి, సలహాలు కూడా ఇచ్చారని తెలిపారు. గ్రామాలలోని ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే నిరంతర ఆర్థిక ప్రగతి సాధ్యమవుతుందని అన్నారు. గ్రామాలే దేశానికి పట్టుకోమని గ్రామాలలోని ప్రజలు ఆయురా రోగ్యాలతో ఉండాలని, ఎప్పట కప్పుడు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. నిరంతరం వ్యాయామం చేస్తే ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యమని తెలిపారు. నిరంతరం ప్రజల కోసం శ్రమిస్తూనే ఉంటానని అన్నారు.



మౌలిక వసతులను కల్పించాలని వినతి

నవతెలంగాణ-దేవరకొండటౌన్

పట్టణంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో మౌలిక వసతులను కల్పించాలని కోరుతూ సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళశారం ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డీవో రమణారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి నల్ల వెంకటయ్య మాట్లాడుతూ ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో మౌలిక వసతులు లేక లబ్దిదారులు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే అధికారులు చొరవ తీసుకొని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు బిజిలి లింగయ్య, ఎండి రహీం, మైనం నరసింహ, పాతర బోయిన జ్యోతి, ఎండి షేక్ ఇక్బార్ వలి, భాగ్యమ్మ ఏసోబు ,ఆర్. పాండు, సత్తయ్య, రెడ్యా యేసు, జంగయ్య, రత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.



పాత్రికేయున్ని హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

చత్తీష్‌ఘడ్‌లో పాత్రికేయుడిని అరెస్టు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని తెలంగాణ మట్టిమనిషి వెనేపల్లి పాండురంగారావు కోరారు. మంగళవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ సినిమాలు జీవితాలను. జీవితాలు సినిమాలను ప్రభావితం చేస్తున్నా యేమో కాని మనం మాత్రం మొద్దుబారి పోతున్నామన్నారు. అవినీతి, అక్రమాలు, అన్యాయాలు ఎదురించిన పాత్రికేయులు, న్యాయవాదులు, ప్రజాసంఘాలవారిని అధికారులను అతికిరాతకంగా చంపడం పదేళ్ల లో బాగా పెరిగి పోయిందన్నారు. దారుణమన్నారు. అభివృద్ధి పేరుతో జరుగుతున్న అరాచకాలు, విధ్వంసంలో భాగమేనన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి తమ కోసం నిజాయితీగా పని చేసేవాళ్ళను కాపాడుకోవాలన్నారు.

హంతకులను కఠినంగా శిక్షించాలి

హంతకులను కఠినంగా శిక్షించాలని మిర్యాలగూడ పాత్రికేయులు ఖాజా హామీదుద్దీన్, ఎండీ అస్లం, ఎస్కే.అయూబ్, మందా సైదులు, నాజిం, నాగాచారి, జంగా లక్ష్మణ్, జి.మహేష్, జయరాజు, వి.మహేష్, రంగా శ్రీనివాస్, కె.నాగయ్య, ప్రభ వెంకన్న, రంగా శ్రీనివాస్, బొంగరాల మట్టయ్య, అన్నెబోయిన మట్టయ్య, పైలం వెంకటయ్య, చిట్యాల శ్రీనివాస్ బాలాజీ, రామకృష్ణ, లక్ష్మీ నారాయణ లు కోరారు. హత్యను ఖండిస్తూ దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

పబ్లిక్ పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం పెంచాలి

- ఇంటర్ విద్య బోర్డు జాయింట్ సెక్రెటరీ భీమ్‌సింగ్

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

రాబోయే ఇంటర్ పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం పెంచాలని ఇంటర్ విద్య బోర్డు జాయింట్ సెక్రెటరీ ఎల్ భీమ్ సింగ్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంగళవారం ఆకస్మికంగా సందర్శించి సమీక్షించారు. కమిషనర్ నిర్దేశించిన 90 రోజుల యాక్షన్ ప్రణాళికను సమీక్ష చేశారు. విద్యార్థులతో మాట్లాడి కళాశాల ప్రమాణాలను, విద్యా ప్రమాణాలు అడిగి తెలుసుకున్నారు. పనితీరు, విద్య బోధన పై ఆయన హర్షం వ్యక్తం చేశారు. కళాశాలకు పక్కాభవనం నిర్మించాలని, ఫర్నీచర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో. జిల్లా ఇంటర్ విద్యా అధికారి దస్రు నాయక్ ,కళాశాల ప్రిన్సిపాల్ ముహమ్మద్ ఇస్మాయిల్, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.



సీఎం దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-ఆలేరుటౌన్

హైదరాబాద్ నాంపల్లి లోని బిజెపి కార్యాలయంపై, కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యులు చేసిన దాడికి నిరసనగా మండల కేంద్రంలో వివేకానంద విగ్రహం, మంతపురి క్రాస్ రోడ్‌లో బీజేపీ పట్టణ, మండల కమిటీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు.సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో నంద గంగేష్, వడ్డేమాన్ నరేందర్, కళ్లెం రాజుగౌడ్, బడుగు జహంగీర్, తునికి దశరథ, కామిటికారి కృష్ణ , బందెల సుభాష్, సముద్రాల శ్రీనివాస్, కటకం నందం, ఎలగందుల సురేష్, అయిలి సందీప్, సుక్కరాజు, దాసు, మహేష్, కటకం వెంకటేష్, సుంకరి సృజన్, ఎలగందుల వెంకటేష్,బోగ శ్రీనివాస్, బైరి మహేందర్,అంకం రాజు,శంకర్, పరమణి స్వామి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

గురుకులాలలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

2025, 26 విద్య సంవత్సరంలో గురుకులాలలో ప్రవేశం పొందుటకు , విద్యార్థులకు నిర్వహించే ఉమ్మడి పరీక్షలకు దరఖాస్తులకి ఆహ్వానిస్తున్నట్లు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల,కళాశాలల ప్రిన్సిపాల్ ఎం. వెంకటమ్మ మంగళవారం విలేకరులకు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రవేశ పరీక్ష కొరకు వంద రూపాయల ఆన్‌లైన్‌లో చెల్లించి ఫిబ్రవరి ఒకటో తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. 6, 7 ,8 ,9వ తరగతులలో మిగిలిపోయిన సీట్లకు మాత్రమే దరఖాస్తులు తీసుకుంటున్నామన్నారు. ఈ సంవత్సరం నాలుగో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు 5వ తరగతి ప్రవేశానికి అర్హులు అన్నారు. కులం,ఆదాయం, అదొక ఆధార్ కార్డు, బోనఫైడ్ సర్టిఫికెట్ జత చేయాలన్నారు.విద్యార్థులకు ఉచిత విద్య, భోజన సదుపాయం, దుస్తులు, పుస్తకాలు, నోట్ బుక్స్, బ్యాగులు, కాస్మోటిక్ చార్జీలు దించబడతాయన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రైతుల పట్ల మొండివైఖర్ని వీడాలని రాస్తారోకో

నవతెలంగాణ-బొమ్మలరామారం



రైతుల పట్ల మొండివైఖర్ని విడిచి రైతులకు న్యాయం చేయాలని కోరుతూ మంగళవారం మండలకేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఆరుగ్యారంటీలు ,ఎకరాకు రూ.15వేల పెట్టుబడి సాయం అందిస్తానని తెలంగాణ ప్రజలకు మాయ మాటలు చెప్పి ఓట్లు దండుకొని, అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి సర్కారు మాట మార్చి ఎకరాకు రూ.12 వేలిస్తామని హామీ ఇచ్చి విస్మరించిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, టిఆర్ఎస్ కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులకు న్యాయ విజ్ఞానసదస్సు

నవతెలంగాణ-భువనగిరి



జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.జయరాజు సూచనల మేరకు, సంస్థ కార్యదర్శి వి.మాధవిలత ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సును మంగళవారం నిర్వహించారు. న్యాయమూర్తి బాల్య వివాహల నిషేధం, బాలకార్మిక నిర్మూలన, బాలలకు రాజ్యాంగ ప్రకారం ఉన్న హక్కులు, బాల బాలికలకు ఏర్పాటు చేసిన జాతీయ న్యాయ సేవపథకం అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణరెడ్డి, ఉపాధ్యాయులు, పారాలీగల్ వాలంటీర్ రాంబాయి, విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు నిబంధనలను పాటించాలి: ఎస్సై

నవతెలంగాణ-నూతనకల్

రోడ్డునిబంధనలు పాటించి ప్రమాదాలను నివారించాలని స్థానిక ఎస్సై ఎం మహేంద్ర నాథ్ ప్రయాణికులకు సూచించారు మంగళవారం మండల కేంద్రంలో ప్రయాణికులకు జాతీయ రోడ్డు భద్రత మాత్సవాలలో భాగంగా రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దిత్వచక్ర వాహన శోధకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ప్రయాణం చేసేటప్పుడు వాహనాన్ని నడిపేటప్పుడు సెల్ఫోన్లో మాట్లాడకూడదని సూచించేవారు కారు నడిపేవారు తప్పనిసరిగా సీటు బెల్టును ధరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి గ్రామశాఖ అధ్యక్షుడు బొడ్డుపల్లి అంజయ్య పోలీస్ సిబ్బంది ద్విచక్ర వాహన చోదకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఇంద్రపాలనగరంలో అయ్యప్ప మహా పడిపూజ

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామంలోని శ్రీ హరిహరపుత్ర అయ్యప్పస్వామి సన్నిధానంలో మంగళవారం అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ పూస బాలమణి నర్సింహ పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు.అయ్యప్ప స్వాములను కాంగ్రెస్ జిల్లా నాయకులు పూస బాలకిషన్ శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ గురుస్వాములు రుద్రాల గోపాల్‌గురుస్వామి, మల్లం కృష్ణమూర్తి గురుస్వామి, వలిగొండ వ్యవసాయమార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దగోని వెంకటేశం,మాజీ సర్పంచ్ కాటపల్లి సిద్ధమ్మ యాదయ్య, బంధారపు వెంకటేశంగౌడ్, పబ్బు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో గేదె మృతి

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

మండలంలోని తిమ్మాయిపాలెం గ్రామంలో సోమవారం విద్యుద్ఘాతంతో గేదె మృతి చెందింది. బాధిత రైతు జటావత్ రత్యా తెలిపిన వివరాలు... రోజూ మాదిరిగా గేదెను మేత కోసం పొలాలలోకి తోలు కెళ్లారు. గేదె మేత మేస్తున్న సమయంలో దేపావత్ దేనా పొలంలో తెగిపడిన విద్యుత్ తీగ తగలడంలో షాక్ గురై అక్కడిక్కడే మృతిచెందింది. గేదె రూ.80 వేలు ఉంటుందని తెలిపారు. తమ కుటుంబ జీవనాధారం కోల్పోయిందని, ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు.

సమ్మెను విరమిస్తున్నాం



నవతెలంగాణ-భువనగిరి

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సివిల్ సప్లయి హమాలీ కార్మికులకు పెంచిన కూలి రేట్ల జీఓను విడుదల చేయాలని ఈ నెల జనవరి 1 నుండి నేటి వరకు 7 రోజులుగా చేసిన నిరవధిక సమ్మె సివిల్ సప్లయి మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్‌రెడ్డి హామీతో సమ్మె విరమణ చేస్తున్నట్టు ప్రకటించారు. మంగళవారం కూలి రేట్ల జీ.ఓను విడుదల చేయాలని రాష్ట్రవ్యాప్తంగా ఆ సంఘం ఆధ్వర్యంలో వారం రోజులుగా చేస్తున్న సమ్మె నేడు 7వ రోజు ఉద్రిక్తలకు దారితీసింది.సమ్మెలో భాగంగా భువనగిరి ఎంఎల్.ఎస్ గోడౌన్ వద్ద బీహార్ ప్రైవేట్ హమాలీల ద్వారా స్టేజ్ 1 లారీ లోని పీడీఎస్ బియ్యాన్ని రేషన్ షాపులకు పంపించాలని, సివిల్ సప్లయి అధికారులు టౌన్ పోలీస్ అధికారుల సహకారంతో ప్రయత్నించారు. విషయం తెలుసుకున్న ఏఐటీయూసీ నాయకులు హమాలీ కార్మికులతో లారీ గోడౌన్ బయటకు పోకుండా లారీకి ఎదురుగా కూర్చొని అడ్డుకున్నారు.దీంతో తోపులాట, తీవ్ర ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. మధ్యాహ్నం జలసౌధ ఇరిగేషన్ శాఖ రాష్ట్ర కార్యాలయంలో పౌరసరఫరాల శాఖామాత్యులు ఎన్.ఉత్తమ్ కుమార్‌రెడ్డిని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడవెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజ్, హమాలీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఓమయ్య తదితరులతో కూడిన ప్రతినిధి బృందంతో జరిగిన సమావేశంలో అక్టోబర్ 4న జరిగిన వేతన ఒప్పందం ప్రకారం హమాలీ రేట్లను వెంటనే పెంచి అమలు చేయాలని చాడ వెంకట్‌రెడ్డి మంత్రికి వివరించగా మంత్రి సానుకూలంగా స్పందిస్తూ 2 రోజుల్లో జీఓను విడుదల చేస్తామని, ఫైనాన్స్ డిపార్ట్మెంట్ అప్రూవల్ అయ్యిందన్నారు.దానికి అనుగుణంగా సమ్మెను విరమించాలని కోరారన్నారు.7 రోజులుగా ఐక్యంగా సమ్మెలో పాల్గొని సమ్మెను విజయవంతం చేసిన హమాలీలకు, స్వీపర్లకు, సహకరించిన అధికారులకు, ప్రింట్ /ఎలక్ట్రానిక్ మీడియాకు పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గనబోయిన వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్‌బాబు, సివిల్ సప్లయి హమాలీ యూనియన్ భువనగిరి పాయింట్ అధ్యక్షులు గౌరవంతుల శ్రీనివాస్, నాయకులు ముదిగొండ బస్వయ్య, పిన్నం జగన్, ముడుగుల స్వామి, మామిండ్ల సత్యనారాయణ, బొజ్జ గణేష్, చంద్రయ్య, పాండరి, కిష్టయ్య పరశురాములు, రాజు, స్వామి, నర్సింహ, నరేష్, స్వీపర్లు శాంతమ్మ, అంజమ్మ శారద, శోభ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి కేసులో వ్యక్తి అరెస్టు

నవతెలంగాణ-వలిగొండ రూరల్

ఒరిస్సా రాష్ట్రం నుండి గంజాయిని అక్రమంగా తరలిస్తూ పోలీసులకు చిక్కకుండా పారిపోయిన వ్యక్తిని మంగళవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై యుగంధర్ తెలిపారు.ఎస్సై తెలిపిన ప్రకారం.. ఒరిస్సా రాష్ట్రం నుండి గంజాయిని తరలించేందుకు ప్రయత్నించిన నలుగురు వ్యక్తుల్లో పోలీసుల తనిఖీలలో రామన్నపేటలో ఇద్దరు వ్యక్తులను పట్టుకొని రిమాండ్ కు తరలించగా అదే కేసులో మరో ఇద్దరు వ్యక్తులు తప్పించుకు తిరుగుతున్న వారిలో మండలంలోని టేకులసోమారంకు చెందిన దుర్గా ప్రసాద్‌ను మంగళవారం అతని ఇంటివద్ద పోలీసులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి రిమాండుకు తరలించారు.తప్పించుకు తిరుగుతున్న మరో వ్యక్తి సాయి కుమార్ కోసం పోలీసులు గాలిస్తున్నట్లుగా తెలిపారు.గంజాయి అక్రమ తరలింపులో ముగ్గురు వ్యక్తులు వలిగొండ మండలానికి చెందిన వారు కావడంతో గంజాయి కేసులో స్థానిక పోలీసులు సీరియస్‌గా తీసుకొని గంజాయి మూలాలపై ప్రత్యేక దృష్టి సారించి అక్రమ రవాణాను అడ్డుకోవడానికి పటిష్ట చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పేదలకు దుప్పట్లు వంపిణీ

నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్

శీతాకాలంలో పేదలు చలికి ఇబ్బందులు పడకూడదన్న ఉద్దేశంతో స్థానిక విశ్వాసర పరిచర్య ప్రార్థన మందిరం పాస్టర్ ధీరావత్ హన్యానాయక్ మంగళవారం పేదలకు దుప్పట్లు వంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చలికాలంలో చలి తీవ్రతకు ఇబ్బందులు పడుతున్నారని దాతలు పేదలకు దుప్పట్లు పంపిణీ చేసి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రమాబాయి, దీనమ్మ, రాములు, వెంకటమ్మ, ఎలీషమ్మ రూతమ్మ జ్ఞానమ్మ, లాజరు తదితరులు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో బర్రె దూడ మృతి

నవతెలంగాణ-చిలుకూరు

కుక్కల దాడిలో బర్రె దూడ మృతి చెందిన ఘటన మంగళవారం వెలుగులోకి వచ్చింది. చిలుకూరు గ్రామానికి చెందిన నాగిరెడ్డి కామేశ్వరి ఇంట్లో నెలరోజుల క్రితం బర్రెకు దూడ పుట్టగా ఇంట్లో కట్టేసినప్పటికీ రాత్రి సమయంలో బర్రె దూడపై 10 కుక్కలు ఒక్కసారిగా దాడి చేయడంతో బర్రె దూడ మృతి చెందినట్లు బాధితులు తెలిపారు. ప్రభుత్వం తమకు తగిన సహాయ సహకారాలు న్యాయం చేయాలని కోరుతున్నారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-చిలుకూరు

మండలంలోని సీతారాంపురం గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ శ్రీనివాసచారి ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా.. మంగళవారం మృతుని తోటి డ్రైవర్లు ఓనర్లు యువకులు మృతుని కుటుంబానికి రూ.45 వేల ఆర్థిక సహాయం అందించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పల్లా ఉపేందర్ గన్న అజయ్ గన్న ప్రవీణ్ సత్యనారాయణ వీరయ్య ఆది నరేష్ శ్రావణ్ సైదులు పాల్గొన్నారు.

బీజేపీ కార్యాలయంపై దాడికి ఖండన

నవతెలంగాణ-నేరేడుచర్ల

మంగళవారం నాంపల్లి బీజేపీ కార్యాలయం వద్ద నిరసన పేరుతో కాంగ్రెస్ గుండాలు రాళ్లతో దాడి చేసి బీజేపీ కార్యకర్తలను గాయపరచడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆ పార్టీ నేరేడుచర్ల మండల అధ్యక్షుడు పార్దనబోయిన విజయకుమార్ అన్నారు. మంగళవారం స్థానిక బిజెపి కార్యాలయం నుండి మాట్లాడుతూ దాడికి పాల్పడిన కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. సంఘ విద్రోహ శక్తులతో పోరాడి నిలిచిన చరిత్ర తమ పార్టీది అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు పల్లేపంగ వీరబాబు, ఓబిసి మోర్చ అధ్యక్షులు చింతలచెర్వు సతీష్, దళిత మోర్చ అధ్యక్షులు ఉప్పెల్లి ప్రవీణ్, యువమోర్చ అధ్యక్షులు సోమనబోయిన నవీన్, మరియు నాయకులు చిలకరాజు కర్నాకర్, చంచల కిరణ్, మాలోతు రాము నాయక్ తదితరులు ఉన్నారు.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని నాయిన వాని కుంట తండా ప్రాథమిక పాఠశాలలో సేవలందించి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను మంగళవారం గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. పాఠశాలలో 12ఏండ్లు సేవలు అందించి ఉద్యోగ బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్,ఉపాధ్యాయురాలు ఎస్కే జహీద లను గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, అంగన్వాడీ టీచర్లు నూతన సంవత్సర కేక్ కట్ చేసి పూల మాలలు, శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ 9 ఏండ్లు పనిచేసినపుడు 30 మంది పిల్లలకు ఎప్పుడు తగ్గలేదని, మేము బదిలీ పై వెళ్ళిపోగానే నాయిన వానికుంటే పంచాయతీ లో రెండు పాఠశాలలు మూత పడ్డాయని గ్రామస్తు లంతా కలిసి కట్టుగా పనిచేసి మూతపడిన పాఠశాలలను తెరిపించే విధంగా కృషి చేయాలని కోరారు. గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, అంగన్వాడీ టీచర్లు మాట్లాడుతూ ఉద్యోగ బదిలీతో మీకు, మాకు ఉన్న సంబంధం నేటితో ముగిసినట్లుగా అనుకోవద్దని, మా పిల్లలకు మీరు అందించిన సేవలు జీవితాంతం గుర్తుంచుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జానీ వెంకటేశ్వర్లు,అంగన్వాడీ టీచర్లు నారాయణమ్మ, అంజమ్మ, గ్రామస్తులు రమావత్ హంజ నాయక్, వినోద్ నాయక్, జగదీష్ గోలియ నాయక్, వినోద్ నాయక్, సీతారాం నాయిక్, శర్మన్ నాయక్, జానకిరాం, వినాయక్, శ్రీకాంత్, నాగరాజు, గోపాల్, సత్తి, శ్రీను, హతిరం తదితరులు పాల్గొన్నారు.



పలువురు కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 19 వ వార్డుకు చెందిన గంధమల్ల మమత, 16వ వార్డుకు చెందిన చిలుకూరి శ్రీనివాస్ అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం మృతదేహాలను సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. మండలంలోని నెల్లిబండ గ్రామానికి చెందిన ఆడెపు లక్ష్మమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళు లర్పించారు ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

